సత్యం, సమర్థత, విశ్వసనీయత
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక

మంగళవారం 02 జూన్ 2026

సంపుటి: 17 సంచిక: 155
పేజీలు: 08 వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM

## కొనసాగుతున్న ఎండల తీవ్రత

### పలు జిల్లాల్లో గతేడాది కన్నా మిన్నగా ఉష్ణోగ్రతలు

హైదరాబాద్,జూన్1( సాక్ష్యం): రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగుతోంది. రుతపవనాలు జాడ ఇంకాలేదు. ఈ క్రమంలో అనేక జిల్లాల్లో ఎండల తీవ్రత పెరిగింది. నిరుటితో పోలిస్తే రాష్ట్రవ్యాప్తంగా 8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలోని మంచిర్యాల, పెద్దపల్లి, ములుగు, నిర్మల్, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో ఆదివారం 45 డిగ్రీలకు పైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణశాఖ తెలిపింది. 22 జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.



# సంపాదకీయం

## తెలంగాణ మేధావులు ఆలోచించాలి !

తెలంగాణ ఆవిర్భావంపై మేధావులు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఆవిర్భావం తరవాత తెలంగాణ లక్ష్యాలను సాధించిందా అన్నది లెక్కలు వేయాలి. ఉమ్మడి ఎపిలో ఉన్న పరిస్థితులకన్నా ఇప్పుడు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కొత్తగా సాధించిన పురోగతి అంటూ ఏమీ లేదు. నీళ్లు, నిధులు, నియామకాలు అన్న ట్యాగ్ లైన్ కట్టుతప్పింది. నీళ్లు లేవు. నిధులు, నియామకాలు మాత్రం పాలక పార్టీలకు చేరాయి. మృత్యువు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ తెచ్చానన్న కెసిఆర్ కుటుంబం బాగుపడింది. ఆయనను నమ్ముకుని నడిచిన వారు బాగుపడ్డారు. తరవాత కాంగ్రెస్ అధికారం చేపట్టాక ఇప్పుడు, ఆ పార్టీ నేతలు బాగు పడ్డారు. వారిలో కొందరికి పదవులు వచ్చాయి. కానీ కోరుకున్న తెలంగాణ మాత్రం సాకారం కాలేదు. ప్రొఫెసర్ కోదండరామ్ లాంటి వారు మౌనం దాల్చారు. ఆయన ఓ ఎమ్మెల్సీ పదవితో పెదవి విప్పడం లేదు. ఇప్పుడు మేధావులు మరోమారు గళం విప్పాల్సిన సమయమిది. ఎందుకంటే జనం కోరుకుని త్యాగాలు చేస్తే, రాజకీయ నాయకులు అధికారం అనుభవిస్తున్నారు. పదవులు చేపట్టారు. అంతే తప్ప మరోటి కాదన్నది నగ్న సత్యం. అన్నింటికి మించి తెలంగాణ అప్పులపాలయ్యింది. లక్షల కోట్లు అప్పులు చేసి సాధించింది శూన్యం. రాజకీయ నాయకులు, కాంట్రాక్టర్లు మాత్రమే బాగుపడ్డారు. అప్పులు తీర్చే మార్గం కనపడడం లేదు. సంక్షేమం పేరిట చేస్తున్న కిలో రూపాయి బియ్యం, ఉచిత బస్సు, ఉచిత గ్యాస్, ఉచిత కరెంట్ మాత్రమే అభివృద్ధి కాదు. దీంతో అభివృద్ధి చేశామని చెప్పుకుంటే సరిపోదు. సంక్షేమ హాస్టళ్లు దినదినగండంగా సాగుతున్నాయి. విద్య, వైద్య రంగంలో అభివృద్ధి జరగడం లేదు. ప్రైవేటు విద్యారంగం, వైద్యరంగం మాఫియాలా తయారయ్యింది. ఇవన్నీ పెద్ద సమస్యలే. వీటిని పరిష్కరించడం లేదు. అటు ఎపి కూడా అప్పుల్లో కూరుకు పోయింది. అమరావతి నిర్మాణం ప్రహసనంఆ సాగుతోంది. పోలవరం అంచనాలు పెంచుకుంటూ దోచుకుంటున్నారు. తెలంగాణలో కాళేశ్వరం లాంటి భారీ ప్రాజెక్ట్ చేపట్టి దోపిడీకి గురి చేశారు. భూములు మాయం అవుతున్నాయి. ఇసుక మాఫియా, మట్టి మాఫియా, గ్రనూట్ మాఫియాలు చెలరేగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పెద్దగా అభివృద్ధి పనులు చేయలేక పోతోంది. నిష్పాక్షికంగా గమనిస్తే ప్రభుత్వపరంగా తీసుకోవాల్సిన చర్యలు అనేకం ఉన్నాయి. ముందుగా ప్రభుత్వంలో సమన్వయం, జవాబుదారీతనం పెంపొందించాలి. అదే సమయంలో ప్రభుత్వంలో వివిధ స్థాయిల్లో అవినీతి పెచ్చరిల్లుతోంది. ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతిని తగ్గించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలి. ఉద్యోగులు లంచం ముట్టనిదే ఫైలు కదల్చడం లేదు. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా తొమ్మిదిన్నరేళ్ల కేసీఆర్ పాలనను ప్రజలు చూశారు. అప్పుడు అధికారం అంతా ఆయన చుట్టూనే కేంద్రీకృతం అయి ఉండేది. ప్రభుత్వం అంటే కేసీఆర్, కేసీఆర్ అంటే ప్రభుత్వం అన్న అభిప్రాయం ప్రచారం చేశారు. అభివృద్ధి పేరుతో నయవంచన చేశారు. చెరువుల బాగుపడకున్నా, ఇంటింటికీ నల్లారాకున్నా ఊదరగొట్టారు. కాళేశ్వరం పేరుతో లక్ష ఎకరాలని నమ్మించారు. ఇవన్నీ ఎత్తి చూపి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి కూడా పెద్దగా ప్రభావం చూపట్టలేకపోతున్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో ఆర్భాటం చేస్తున్నారు. 2029లో జరిగే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రిగా ఉంటానని... పదిన్నరేళ్లు సీఎంగా పనిచేసి రికార్డు సృష్టిస్తానని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇది ఆషామాషీ వ్యవహారం కాదు. ఇది ప్రజల చేతుల్లో ఉన్న నిర్ణయం. తెలంగాణలో గణనీయమైన మార్పు చేఇస, ప్రల జీవితాలు మర్చగలిగిన నాడే ప్రజలు మరోమారు అధికారం కోసం ఆలోచిస్తారు. వచ్చే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రి అని రేవంత్‌రెడ్డి ప్రకటించుకున్న రేవంత్ రెడ్డి అందుకు అనుగుణంగా తెలంగాన ప్రజల జీవితాల్లో ఏ మార్పు తీసుకుని వచ్చారో ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఇప్పటికీ మంత్రి పదవుల కోసం చాలామంది వెంపర్లాడుతున్నారు. ప్రస్తుతానికి కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి ఒక్కరే బయటపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించినంత మాత్రాన సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని భావించడానికి లేదు. ఇప్పటికే రెండున్నరేళ్లు గడుస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ పురోగతికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఉద్యోగ క్యాలెండర్ ప్రకటిస్తామని ప్రకటించలేదు. కొత్తగా ఉద్యోగాల కల్పనకు గట్టి చర్యలు తీసుకోవాలి. సాగు, తాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు పెద్ద ఎత్తు చర్యలు తీసుకోవాలి. ధాన్యం కొనుగోళ్ల ప్రహసనం లేకుండా చేయగలగాలి. ఉద్యమకారులకు న్యాయం చేస్తామని చెప్పినా ఇప్పటికీ అతీగతీ లేదు. ఇప్పుడు కేశవరావు కమిటీ ఏం చేస్తుందో చూడాలి. 2029లో జమిలి ఎన్నికలు వస్తాయని చెబుతున్నారు. ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా చూసుకోవాలంటే అనేక పనులు చేయాల్సి ఉంది. ఇప్పటికే రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్న అభిప్రాయం ప్రచారం అవుతోంది. రాజకీయ వర్గాల్లో బలంగా వ్యాపించిన తరుణంలో దీనిపై ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఇచ్చిన హామీలు, అమలు చేస్తున్నామా లేదా అన్నది చూడాలి. మరోవైపు కాంగ్రెస్‌లో సీనియర్లం అని భావిస్తున్న వాళు రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ అంగీకరించడం లేదు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా సాగుతోంది. ఇవన్నీ అధిగమించి తెలంగాణ అభివృద్ధికి నడుం బిగిస్తే రేవంత్ రెడ్డి చరిత్రలో నిలుస్తారు. లేకుంటే అందరిలాగే ఆయన చరిత్రా మట్టిలో కలుస్తుంది. ఇవన్‌ఈన గమనించి కూడా మేధావి వర్గం మౌనంగా ఉ ంటోంది. వీటిపై గళం ఎత్తాలి. తెలంగాణ పునర్నిర్మాణం కోసం ముందుకు రావాలి. లేకుంటే మళ్లీ దగపడుతుందని గుర్తించాలి.

# కేంద్రంపై యుద్ధమే..

మూడవపెజీ తరువాయి..

కృషి చేస్తానని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఆదిలాబాద్ ఆదివాసీల సొంతింటి కల నెరవేరాలని ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున పేదలకు మంజూరు చేయాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. కాగజ్‌నగర్‌లో పర్యటించిన సీఎం.. పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. తండాలు, గూడేల్లో ఉండే అర్హులైన ఆదివాసీ బిడ్డల కోసం స్పెషల్‌డ్రైవ్ నిర్వహించి నూరుశాతం ఇందిరమ్మ సందర్భంగా కొత్త ఇందిరమ్మ ఇంట్లో ఆదివాసీలతో కలిసి ఇప్పపువ్వు లడ్డు తిన్నారు సీఎం. గృహ ప్రవేశం సందర్భంగా ఆడబిడ్డలకు పట్టు బట్టలు అందించారు.. ఈ సందర్భంగా రెండో విడత ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా రూ. 112.14 కోట్లతో అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేశారు. చింతల మానేపల్లిలో 132/3 కేవీ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారు.కాగజ్ నగర్ మున్సిపాలిటీలో 18 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వివేక్




ఇళ్లు ఇవ్వాలి. గుడిసెలు లేని ఆదిలాబాద్ జిల్లాను నేను చూడాలనుకుంటున్నా. రాష్ట్రంలో సెప్టెంబర్ 17న మరో లక్ష గృహప్రవేశాలు చేస్తాం. కొత్తగా మరో రెండున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను ఈ వేదిక నుంచే మంజూరు చేస్తున్నట్లు ప్రకటిస్తున్నానని అన్నారు. కాళేశ్వరంలో పెట్టిన రూ. లక్ష కోట్లు గోదావరిలో కలిసిపోయాయి. బీఆర్ఎస్ పాలనలో ఆదిలాబాద్‌లోని ప్రాజెక్టులను పట్టించుకోలేదు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మించి ఆదిలాబాద్‌లోని 2 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తాం. తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత–చేవెళ్ల కోసం మహారాష్ట్ర సీఎంకు లేఖ రాశాను. అయినా అక్కడి నుంచి స్పందన లేదు. తెలంగాణ సీఎం అంటే మహారాష్ట్ర సీఎంకు ఎందుకుంత చిన్నచూపు అని అన్నారు. సమస్య పరిష్కరించడానికి కిషన్‌రెడ్డి చొరవ తీసుకోవాలని మరోమారు డిమాండ చేశారు. పోలవరం ప్రాజెక్టు కోసం తెలంగాణలోని 7 గ్రామాలను ఏపీలో కలపలేదా? తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు వల్ల మహారాష్ట్రకు కలిగే నష్టాన్ని భరిస్తాం. మహారాష్ట్ర నుంచి 2వేల ఎకరాలు మాత్రమే అడుగుతున్నాం అని అన్నారు. ఇకపోతే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఇందిరమ్మ ఇండ్లను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. కొమురం భీం జిల్లాలో పర్యటించిన సీఎం.. కోలామ్ ఆదివాసీ బిడ్డల ఇందిరమ్మ గృహప్రవేశాలు చేయించారు. కొత్తగూడలో 25 ఇండ్ల సామూహిక గృహ ప్రవేశాల సందర్భంగా.. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఇండ్ల గృహ ప్రవేశాన్ని ప్రారంభించారు. కోలామ్ ఆదివాసీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించిన విషయం తెలిసిందే. గృహ ప్రవేశం వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కలెక్టర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. నియోజవర్గానికి 3 వేల 500 ఇండ్ల చొప్పున మొదటి విడత 4 లక్షల 50 వేల ఇండ్లు ఇచ్చాం అని సిఎం అన్నారు. ఆ లెక్కన ఇస్తే గూడేలలో ఉన్న ఆదివాసీలకు అందరికీ ఇవ్వలేమనే అభ్యర్థన వచ్చిందని, అందుకే ఆదివాసీ ప్రాంతానికి, గూడేలలో ఉన్న ఆదివాసీలు నివసించే ప్రాంతంలో ప్రత్యేకంగా 21 వేల ఇండ్లు ఇవ్వడం జరిగిందని అన్నారు. రాష్ట్రస్థాయిలో ఇచ్చిన 4 లక్షల 500 ఇండ్లు కాకుండా.. గూడేలకు ప్రత్యేకంగా 21 వేల ఇండ్లు ఇచ్చామన్నారు. ఈ సందర్భంగా మళ్లీ కొత్త సంకల్పం తీసుకుంటున్నాం. రాష్ట్రం మొత్తం లో ప్రారంభించే ఇండ్లకు ఆదివాసీ ప్రాంతం నుంచే లక్ష ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం చేపట్టామని అన్నారు. మళ్లీ అదనంగా రెండున్నర లక్షల ఇండ్లు ఇచ్చేందుకు ఈ ప్రాంతంనుంచే శ్రీకారం చుడుతున్నాం అన్నారు. లక్షల 50 వేల ఇండ్లకు అదనంగా రెండో విడతలో మరో రెండు లక్షల ఇండ్లు ఇస్తామన్నారు. మొదటి ప్రాధాన్యత ఆదివాసీ గూడేలలో గుడెసెల్లో ఉన్నోళ్లకు, లంబాడీ తండాల్లో ఉన్న గుడిసెల్లో ఉన్న వాళ్లకే ఇండ్లు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 62లక్షల క్వింటాళ్ల వడ్లు కొనుగోలు చేశాం. మొత్తం 75లక్షల క్వింటాళ్ల వడ్లు కొంటాం. జూన్ 15 నాటికి ఈ కొనుగోళ్లు పూర్తవుతాయి. మేం సేకరించిన వడ్లు, మక్కలు, జొన్నలను కేంద్రం కొనాలి. దీనికి కిషన్‌రెడ్డి సహకారం అందించాలి. వడ్లు కొనకపోతే జూన్ 15 తర్వాత కేంద్రంపై యుద్ధం చేస్తాం అని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

# తెలంగాణపై విషం చిమ్ముతున్న పవన్ కళ్యాణ్

### హైదరాబాద్‌లో నవనిర్మాణ సభ ఏంటి?

### తెలంగాణ దిష్టి తగిలిందని ఆనాడు అనలేదా

### బీజేపీ ప్రోద్బలంతోనే పవన్ యాక్టింగ్

### మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట,జూన్1( సాక్ష్యం): ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో పవన్ కళ్యాణ్ 'నవనిర్మాణ సభ' పెడతాననడాన్ని ఆయన ఆక్షేపించారు. భాజపాతో ఒప్పందం మేరకే పవన్ నటన వ్యాఖ్యలు చేసిన వ్యక్తికి ఇక్కడ సభ నిర్వహించే నైతిక హక్కు లేదన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే అదే రోజున హైదరాబాద్‌లో నవనిర్మాణ సభ నిర్వహించడం వెనుక రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయని ఆరోపించారు. తెలంగాణలో విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలనే ప్రయత్నం జరుగుతోందని, ఇందులో బీజేపీతో పవన్ కళ్యాణ్‌కు లోపాయికారీ ఒప్పందం ఉ ందని విమర్శించారు. తెలంగాణ ప్రజలపై గతంలో చేసిన వ్యాఖ్యలకు పవన్ కళ్యాణ్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన వ్యక్తి ఇక్కడికి వచ్చి సభలు నిర్వహించడం సమంజసం కాదన్నారు. 'తెలంగాణ కళ్ల దృష్టి పడితే కోనసీమ కొబ్బరి చెట్లు ఎండిపోతాయని చెప్పిన పవన్ కళ్యాణ్, తెలంగాణ ప్రజలకు



ప్రారంభించారని ఆరోపించారు. తెలంగాణను భాజపాకు తాకట్టు పెట్టడమే ఆయన చెప్పే నవనిర్మాణమా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల దిష్టి తగిలి కోనసీమ కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయని పవన్ గతంలో అన్నారని.. ఆ వ్యాఖ్యలపై రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 11 రోజులు అన్నం మానేశానని పవన్ చెప్పారని గుర్తుచేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పవన్ కళ్యాణ్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా గతంలో వ్యాఖ్యలు చేసిన పవన్ కళ్యాణ్ ముందుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, ఆ తర్వాతే హైదరాబాద్‌లో నవనిర్మాణ సభ నిర్వహించాలని డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గతంలో మాట్లాడారని.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు తాను 11 రోజుల పాటు అన్నం తినలేదని బహిరంగంగా చెప్పారని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణపై విషం కక్కుతూ, తెలంగాణ ప్రజల భావోద్వేగాలను దెబ్బతీసేలా సమాధానం చెప్పాలి' అని వ్యాఖ్యానించారు. అలాగే నవనిర్మాణ సభను గుజరాత్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు లేదా కేరళలో కాకుండా హైదరాబాద్‌లోనే ఎందుకు నిర్వహిస్తున్నారో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు. బీజేపీ నాయకత్వాన్ని మెప్పించడానికే తెలంగాణలో సభలు పెడుతున్నారా అని నిలదీశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు పవన్ కళ్యాణ్‌కు అధికార బాధ్యతలు అప్పగించారని, అక్కడి సమస్యలపై దృష్టి సారించాలని మంత్రి సూచించారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ వంటి కీలక అంశాలపై పోరాడకుండా తెలంగాణలో రాజకీయాలు చేయడం సరైన విధానం కాదన్నారు. తెలంగాణపై వ్యతిరేక భావజాలంతో వ్యవహరించిన పవన్ కళ్యాణ్ తక్షణమే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, లేకపోతే ప్రజలు దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పిన తర్వాతే ఇక్కడ నవ నిర్మాణ సభ పెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అనువణువునా తెలంగాణపై వ్యతిరేకతను నింపుకున్న పవన్... ఇప్పుడు తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా బీజేపీ ఎజెండాను మోస్తున్నారని మండిపడ్డారు.

## తెలంగాణలో బిజెపికి అధికారం కల్ల

మూడవపెజీ తరువాయి..

కూనంనేని సాంబశివరావు విమర్శించారు. ముగ్దూం భవన్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడారు. భాజపా తెలంగాణాలో దండయాత్ర, జైత్రయాత్ర చేయబోతోందని ఆ పార్టీ నేతలు ఊదరగొడుతున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో భాజపా కొన్ని సీట్లు గెలవొచ్చేమో కానీ అధికారంలోకి రావడం అసాధ్యమని ఆయన స్పష్టం చేశారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజల అసంతృప్తిని చూస్తున్నాం. అందుకే, సీపీఐ శ్రేణులు పోరాటాలు చేయాలి. సమస్య ఎక్కడ ఉంటే.. అక్కడ మనం ఉండాల్సిందే. వచ్చే ఎన్నికల్లో పొత్తు ఉంటే కనీసం ఐదు స్థానాల్లో, లేకుంటే కనీసం 15 స్థానాల్లో పోటీ చేసేలా సన్నద్ధం కావాలి. ప్రొఫెసర్ నాగేశ్వర్‌కు వేధింపులపై 4న, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ(ఎస్ఐఆర్)పై జూన్ 15న ప్రత్యేక కార్యక్రమాలు చేపడతాం. ఆగస్టు 6 నుంచి 15 వరకు పాదయాత్రలు చేపట్టాలి. రాష్ట్రంలో బలమైన 40 నియోజకవర్గాలను గుర్తించాం. ఆయా ప్రాంతాల్లో పాదయాత్రలు చేపట్టాలి. కేంద్రం అనుసరిస్తున్న విధానాలు, కేంద్ర.. రాష్ట్ర వైఫల్యాలు ఆయా ప్రాంతాల్లో ఉన్న స్థానిక సమస్యలను పాదయాత్రల్లో ప్రస్తావించాలి. సెప్టెంబర్ 28వ తేదీన చలో దిల్లీ కార్యక్రమం ఉంటుంది' అన్ని అన్నారు.

## మద్దతు ధరకు తడిసిన ధాన్యం కొనుగోళ్లు

మూడవపెజీ తరువాయి..

జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, ధాన్యం కొనుగోళ్ల ప్రగతిని వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా.. రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. వీటి ద్వారా ఇప్పటివరకు సుమారు 64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని విజయవంతంగా సేకరించామని మంత్రి తెలిపారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని సైతం రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో, ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేసిందని ఆయన స్పష్టం చేశారు. చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. యాసంగిలో మొత్తం భారతదేశం నుంచి కేంద్రానికి అందిన ధాన్యంలో 63 శాతం వాటా ఒక్క తెలంగాణ రాష్ట్రం నుంచే వెళ్లడం మన రైతుల కష్టానికి, ప్రభుత్వ సహకారానికి నిదర్శనమని మంత్రి ఉత్తమ్ కొనియాడారు. అలాగే, గతంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం అమ్మిన రైతులకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా, కేవలం 48 గంటల్లోనే వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు పక్రియను మరింత వేగవంతం చేసి, రాబోయే జూన్ 4వ తేదీ లోపు కొనుగోళ్లన్నింటినీ పూర్తిగా ముగించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## సుప్రీంకోర్టుకు కొత్తగా ఐదురుగు జడ్జిలు

మూడవపెజీ తరువాయి..

పంజాబ్ హరియాణా హైకోర్టు సీజే జస్టిస్ షీల్ నాగు,ప్రస్తుత మధ్యప్రదేశ్ హైకోర్టు సీజే జస్టిస్ సంజీవ్ సచ్‌దేవ్ , జమ్మూకశ్మీర్ హైకోర్టు సీజే జస్టిస్ అరుణ్ పల్లి ఉన్నారు. ఇటీవలే సీజేఐ నేతృత్వంలోని కొలీజియం వీరి పేర్లను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. వీరిలో వి. మోహన ఒక్కరే సీనియర్ న్యాయవాది. న్యాయవాది మోహన 1988లో కోయంబత్తూరు లా కాలేజీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. అయిదేళ్ల లా డిగ్రీ మొదటి బ్యాచ్ విద్యార్థి. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు ఇందు మల్హోత్రా, సీఎస్ వైద్యనాథన్‌ల వద్ద జూనియర్‌గా ఉన్నారు. 1996లో ఏఓఆర్ పరీక్ష పాసైన తర్వాత దిల్లీ హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో స్వతంత్రంగా ప్రాక్టీస్ ప్రారంభించారు. వివిధ కేసుల్లో సీనియర్ న్యాయవాదులు కపిల్‌సిబల్, కె.కె.వేణుగోపాల్, పి.చిదంబరం, అరున్‌జైట్లీ, అంద్యార్జునలతో కలిసి పనిచేశారు. 2015 ఏప్రిల్ 23న సీనియర్ న్యాయవాది హోదా పొందారు. ఈమె చేరికతో సుప్రీం కోర్టులో మహిళా జడ్జిల సంఖ్య 2కు చేరినట్లయింది.



## పశ్చమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

వాషింగ్టన్,జూన్1( సాక్ష్యం): శాంతి ఒప్పందం ఓ కొలిక్కి వచ్చిందనుకొనేలోపే పశ్చిమాసియా మళ్లీ పేలుళ్లతో దద్దరిల్లింది. అమెరికా దళాలు ఇరాన్ లోని గురుక్ నగరం, ఖేష్మ్ ద్వీపంలోని సైనిక లక్ష్యాలపై దాడులు చేశాయి. ఆత్మరక్షణ కోసం ఈ దాడులు చేపట్టినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. అంతర్జాతీయ జలాలపై ప్రయాణిస్తున్న తమ ఎంక్యూ1 డ్రోన్‌ను కూల్చివేయడం, ఇతర దుందుడుకు చర్యలకు ప్రతిస్పందనగానే తాము ఈ దాడి చేసినట్లు వెల్లడించింది. తమ దాడిలో ఇరాన్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ, గ్రౌండ్ స్టేషన్, రెండు అటాక్ డ్రోన్లు ధ్వంసమైనట్లు పేర్కొంది. వీటి నుంచి తమ యుద్ధ నౌకలకు ముప్పు పొంచి ఉన్నట్లు తెలిపింది. సిరిక్ ద్వీపంలోని టెలికామ్ టవర్స్‌పై అమెరికా దాడి చేసిందని ఇరాన్ ఐఆర్‌జీసీ వెల్లడించింది. దీనికి ప్రతిగా అగ్రరాజ్యం దాడికి వాడిన ఎయిర్‌బేస్‌ను తాము లక్ష్యంగా చేసుకొన్నామని ప్రకటించింది. ఐఆర్‌జీసీ ఏరోస్పేస్‌ ÷ టైర్స్ ప్రతిదాడి చేశారని తెలిపింది. కానీ, ఏ బేస్‌పై దాడి చేశారో మాత్రం వెల్లడించలేదు. అయితే అంతకు కొన్ని గంటల ముందు కువైట్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ దాడులను గుర్తించి యాక్టివేట్ అయినట్లు వార్తలొచ్చాయి. హర్మూజ్‌ను నియంత్రించాలంటే ఇరాన్ ఖేష్మ్ మిసైల్ సిటీని కూడా ధ్వంసం చేయడం అమెరికాకు చాలా ముఖ్యం. ఇక్కడ అండర్‌గ్రౌండ్ సిటీలో యాంటీ షిప్ క్రూజ్ క్షిపణులు ఉన్నాయి.

సత్యం, సమర్థత, విశ్వసనీయత
WWW.SAKSHYAM.COM
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
సంపుటి: 17 | సంచిక: 155
పేజీలు: 08 | వెల: రూ.2:00
హైదరాబాద్ | మంగళవారం 02 జూన్ 2026
Published from Hyderabad, Vijayawada.

## నేడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

### సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాట్లు

### ట్రాఫిక్ ఆంక్షలు విధించిన పోలీసులు

### తెలంగాణ ప్రజలకు కేసీఆర్ శుభాకాంక్షలు



హైదరాబాద్,జూన్1( సాక్ష్యం): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో భాగంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో నేడు ఘనంగా వేడుకలు నిర్వహించనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు వేడుకల్లో పాల్గొననున్నారు. ఈ క్రమంలో



## సుప్రీంకోర్టుకు కొత్తగా ఐదురుగు జడ్జిలు

**కేంద్రన్యాయశాఖ నోటిఫికేషన్ విడుదల**

న్యూఢిల్లీ,జూన్1( సాక్ష్యం): సుప్రీం కోర్టులో ఐదుగురు కొత్త న్యాయమూర్తులను నియమించినట్లు కేంద్ర న్యాయశాఖ సోమవారం నోటిఫికేషన్ వెలువరించింది. ఈ జాబితాలో సీనియర్ న్యాయవాది వి మోహన, ప్రస్తుతం బాంబే హైకోర్టు సీజే జస్టిస్ శ్రీ చంద్రశేఖర్, ప్రస్తుత మిగతా 2 లో..



## మద్దతు ధరకు తడిసిన ధాన్యం కొనుగోళ్లు

**ఇప్పటికే 64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ**
**రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

సూర్యాపేట,జూన్1( సాక్ష్యం): వరి ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ ప్రథమ స్థానంలో ఉందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లాలో మిగతా 2 లో..



## తెలంగాణలో బిజెపికి అధికారం కల్ల

### మతం పేరుతో రాజకీయాలు తగవు

### సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని విమర్శలు

హైదరాబాద్,జూన్1( సాక్ష్యం): మతపరమైన విభజన పైన.. మతం అనే సౌధంపైన భాజపా నిలబడి ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి మిగతా 2 లో..



# కేంద్రంపై యుద్ధమే..

- వడ్లు కొనకపోతే జూన్ 15 తర్వాత యుద్ధమే
- ధాన్యం కొనుగోలు చేయాల్సిన బాధ్యత కేంద్రానిదే
- సేకరించే బాధ్యత మాది, వాటిని కొనే బాధ్యత మీది
- 62 లక్షల క్వింటాల ధాన్యం కొనుగోలు చేశాం
- 75 లక్షల క్వింటాల వడ్లు కొంటామన్నారు
- ఒకవేళ కేంద్రం ముందుకురాకుంటే ఆందోళనే
- ఆదిలాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- ఆదివాసీల సొంతింటి కల నెరవేరుస్తున్నాం
- అర్హులైన ఆదివాసీ బిడ్డల కోసం స్పెషల్‌డ్రైవ్
- నూరుశాతం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తాం
- మహా సిఎంకు తెలంగాణ అంటే చిన్నచూపు
- తుమ్మిడిహట్టి గురించి లేఖ రాస్తే స్పందనేదీ
- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు
- ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన సీఎం రేవంత్



ఆదిలాబాద్,జూన్1( సాక్ష్యం): ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం సేకరిస్తున్న ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేయాల్సిన బాధ్యత కేంద్రానిదేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సేకరించే బాధ్యత తమదని, వాటిని కొనే బాధ్యత కేంద్ర ప్రభుత్వమే తీసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు 62 లక్షల క్వింటాల వడ్లు కొనుగోలు చేశామని, మొత్తం 75 లక్షల క్వింటాల వడ్లు కొంటామన్నారు. ఒకవేళ కేంద్రం ముందుకురాకుంటే ఆందోళన తప్పదని రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ధాన్యాన్ని సేకరించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది. వాటిని కొనే బాధ్యత కేంద్రానిది. జూన్ 15 నాటికి 75లక్షల క్వింటాళ్ల వడ్లు కొంటాం. ఆ తరువాత వాటిని కొనే బాధ్యత కేంద్రానిదే. రాష్ట్రం సేకరించే 75లక్షల క్వింటాళ్ల వడ్లు, 20 లక్షల క్వింటాళ్ల మొక్కజొన్న, జొన్నలు అన్నీ కేంద్రం కొనుగోలు చేయాల్సిందే. జూన్ 15 వరకు ఇది జరగకుంటే మా కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. ఆదిలాబాద్ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం మిగతా 2 లో..

**రబీ సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన వడ్లు కొనకపోతే జూన్ 15 తర్వాత కేంద్రంపై యుద్ధమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇవాళ కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పర్యటించిన సీఎం.. కోరారి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల్లో పాల్గొన్నారు. అర్హులైన అందరూ ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోవాలని సూచించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పైలాన్‌ను ఆవిష్కరించారు. నెలరోజుల్లో ఇల్లు నిర్మాణం చేసుకొనేలా కొత్త టెక్నాలజీ తీసుకొస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అనంతరం కాగజ్‌నగర్ సభకు హాజరయ్యారు. ఆదిలాబాద్ జిల్లాకు గతంలో అన్యాయం జరిగిందని, తాను సీఎం అయ్యాక జిల్లాను అభివృద్ధి చేస్తామని మాట ఇచ్చామని.. అందులో భాగంగానే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు.**

# నదీజలాలపై రాజీలేకుండా చూడాలి

- మనవాటా మనకు దక్కేలా చర్యలు ఉండాలి
- అంతరాష్ట్ర జలాలను డ్యామ్‌ల వారీగా విడుదలకు చర్చించాలి
- వర్షాకాలంలోపు డ్యామ్‌ల గేట్ల మరమ్మతులు పూర్తి చేయాలి
- పంట మార్పిడి.. పంటల వైవిధ్యతపై రైతులకు అవగాహనకల్పించాలి
- హైదరాబాద్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ నిర్మాణాలు పూర్తి చేయాలి
- తాగు నీటికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందులు తలెత్తవద్దు..
- సమస్యల పరిష్కారంలో కలెక్టర్లు, ఎస్పీలు సమన్వయంతో సాగాలి
- వర్షాకాల సన్నద్ధత సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, జూన్1( సాక్ష్యం): ఎల్‌నినోప్రభావంతో వర్షాభా వపరిస్థితుల ు నెలకొంటాయని వాతావరణ శాఖ నివేదిస్తున్నందున కృష్ణా, గోదావరిజలాల్లోమన వాటా జలాలు దక్కేలాచూడాలని అధికారులను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎగువ రాష్ట్రాలు డ్యామ్‌లు నిండిన తర్వాతే నీళ్లు వదిలే విధానాన్ని పాటిస్తే మనకు ఇబ్బందులు ఎదురవుతాయని సీఎం పేర్కొన్నారు. మహారాష్ట్ర, కర్ణాటకల్లోనూ వర్షాభావ పరిస్థితులు నెలకొనేలా ఉన్నందున అంతరాష్ట్రజలాల్లో ప్రొరేటా ప్రకారం తెలంగాణకు రావాల్సిన వాటా జలాలు వచ్చేలా ఆయా రాష్ట్రాల అధికారులతో ముందుగానే చర్చించి తగిన కార్యాచరణ రూపొందించాలని సీఎం నీటిపారుదల మిగతా 4 లో..



# వర్షాభావంపై రైతులకు అవగాహన

- నీటి వినియోగం తక్కువున్న పంటలపై వివరణ
- పంటల మార్పిడి, వైవిధ్యంపై రైతులకు తెలియచేయాలి
- దెబ్బతిన్న రోడ్లు, కూలిపోయిన వంతెనల పునరుద్ధరణ
- అత్యవసర పనుల కోసం వేయికోట్ల నిధులతో పనులు
- వర్షాకాల సన్నద్ధతపై అధికారులతో సిఎం సమీక్ష
- స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జూన్1( సాక్ష్యం): వర్షాభావ పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. తక్కువ నీరు వినియోగించుకునే పంటలపై రైతులకు వివరించాలన్నారు. పంట మార్పిడి ప్రాధాన్యాన్ని అన్నదాతలకు తెలియజేయాలని సీఎం ఆదేశించారు. వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సమీక్ష జరిగింది. ఈ సమావేశానికి వ్యవసాయ, మిగతా 4 లో..

# రైతులను ఆదుకోవడంలో పూర్తిగా నిర్లక్ష్యం

### ధాన్యం సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ రామచంద్రరావు

### నేడు ఢిల్లీలో ఆవిర్భావ దినోత్సవాలు నిర్వహిస్తామని వెల్లడి




న్యూఢిల్లీ,జూన్1( సాక్ష్యం): రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రైస్ మిల్లర్లతో కుమ్మక్కైందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు విమర్శించారు. చివరి గింజ వరకు ధాన్యం కొంటానని సీఎం చెప్పారని.. మరి ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. వడ్లను కేంద్రం ఎప్పుడు కొనదని.. ఆయా రాష్ట్రాలు కొన్న దానికి మిగతా 4 లో..

## రాయదుర్గం భూముల ధరలకు రెక్కలు

**వేలంలో ఎకరాకు రూ.204 కోట్ల ధర**

హైదరాబాద్,జూన్1( సాక్ష్యం): రాయదుర్గం ఐటీ కారిడార్‌లో భూముల ధరలు మరోసారి ఆకాశాన్ని తాకాయి. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ నిర్వహించిన భూముల వేలంలో ఎకరాకు రూ.204 కోట్ల ధర పలికింది. దీంతో మిగతా 4 లో..



# పబ్లిక్ సర్వీస్ కమిషన్‌పై అసత్య ప్రచారాలు

- **ఇది ఎప్పడూ ఉండేదే అన్న చైర్మన్ బుర్రా**
- **ఈ నెలలో 5 నుంచి 6 నోటిఫికేషన్లు విడుదల చేస్తాం**
- **ప్రస్తుతం 3,800 ఉద్యోగ పోస్టుల భర్తీకి అనుమతులు**

హైదరాబాద్,జూన్1( సాక్ష్యం): తెలంగాణలోని నిరుద్యోగ నిరుద్యోగులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం ఒక పెద్ద శుభవార్త చెప్పారు. ఉద్యోగాల భర్తీ పక్రియలో వేగం పెంచడంతో పాటు, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా సరికొత్త మార్పులు తీసుకువస్తున్నట్లు ఆయన ప్రకటించారు. నిరుద్యోగుల్లో నమ్మకం కలిగించేలా పలు కీలక నిర్ణయాలను వెల్లడించారు.తమది చాలా క్లిష్టమైన ఉద్యోగమని, అందరినీ మెప్పించడం సాధ్యం కాదని మిగతా 4 లో..



# నదీజలాలపై రాజీలేకుండా చూడాలి

మూడవపెజీ తరువాయి..

శాఖ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల వర్షాకాల సన్నద్ధతపై సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి సోమవారం సమీక్షనిర్వహించారు. మహారాష్ట్రలోని కోయనా డ్యామ్ నీటిని వంద శాతం జలవిద్యుదత్పత్తికే మహారాష్ట్రవినియోగిస్తోందని... ఆ మొత్తం నీటిని మనం తీసుకొని వారికి అవసరమైన విద్యుత్ సరఫరా చేసే దానిపై ఆ రాష్ట్ర అధికారులతో చర్చించాలని సీస్ రామకృష్ణారావును సీఎం ఆదేశించారు. గోదావరినది నుంచి ఏటా వేల టీఎంసీల జలాలు సముద్రం పాలవుతున్నాయని... అయితే ఆ వరదంతా చాలా స్వల్ప కాలంలోనే వస్తోందని ముఖ్యమంత్రి అన్నారు.. ఈ నేపథ్యంలో ఇటు గోదావరి, అటు ప్రాణహితల వైపు నుంచి వచ్చే వరదను ఎలా మళ్లించాలనే దానిపై స్పష్టమైన విధానం రూపొందించాలని సీఎం సూచించారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు నిర్మించిన సీలేరు, తుంగభద్ర డ్యామ్‌ల నుంచి ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌లో తెలంగాణకు రావాల్సిన వాటాపై నివేదిక రూపొందించాలని విద్యుత్ శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌ల గేట్ల మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని సీఎం ఆదేశించారు. డ్యామ్‌ల మెయింటెనెన్స్‌పై ముఖ్యమంత్రిఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆరా తీశారు. గతంలోకడెం ప్రాజెక్టులో తలెత్తిన ఇబ్బందులను సీఎం గుర్తు చేశారు. గేట్ల మరమ్మతులు, మెయింటెనెన్స్‌లకు సంబంధించి ఇప్పటికే రూ.300 కోట్లు విడుదల చేశామని ఆర్థిక శాఖ అధికారులు ముఖ్యమంత్రికితెలియజేశారు. ఎన్ని నిధులు అవసరమైనా వెంటనే విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. ఈ వర్షాకాలంలో ఎక్కడైనా డ్యామ్‌ల విషయంలో ఇబ్బందులు తలెత్తితే అధికారులపై కఠినచర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి హెచ్చరించారు. వాతావరణ శాఖ అంచనాలు, నివేదికల ఆధారంగా పంటల సాగుపై నిర్ణయాలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ముఖ్యమంత్రిఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పంటల మార్పిడి, పంటల వైవిధ్యత, తక్కువ నీరు వినియోగించుకునే పంటలు, పంట రకాల సాగుపై రైతులకు రైతు వేదికల నుంచి అవగాహనకల్పించాలని సీఎం సూచించారు. ఈ విషయంలో ఏఐ టెక్నాలజీతో రూపొందించిన
వీడియోలను ప్రదర్శించాలని సీఎం తెలిపారు. టీవీ ఛానెళ్లలోనూ ఇందుకు సంబంధించిన ప్రసారాలు అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పంటలసాగుతో పాటు అవసరమైనవిత్తనాలు, ఎరువుల సరఫరాలోనూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. రామగుండం ఫ్యాక్టరీ నుంచి ఉత్పత్తి అయ్యే యూరియా అంతా తెలంగాణకే కేటాయించేలా కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతేడాది వరదల సమయంలో కామారెడ్డి, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో తాను క్షేత్ర స్థాయిలో పర్యటించినసమయంలో ఇచ్చిన హామీల అమలుపై అధికారులనుముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ప్రశ్నించారు. నాడు ఇచ్చిన హామీలు.. వాటి ప్రస్తుతపరిస్థితి.. ఏవైనా నెరవేరకుంటే అందుకు కారణాలతో తనకు నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. హామీల అమలులో నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విపత్తుల సమయంలో విపత్తుల సమయంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం వాటిల్లినప్పుడు తక్షణమే అధికారులు స్పందించాలని సీఎం సూచించారు. వడగాలులు, వరదల సమయంలోప్రజలు ప్రాణాలు, ఆస్తులు కోల్పోయినప్పుడువెంటనే ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి బాధిత కుటుంబాలకు పరిహారం అందేలా చూడాలన్నారు. వరదలసమయంలోదెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు, కూలిన వంతెనల స్థానంలో నూతనవంతెనల నిర్మాణం, ఇతరపనులకువిపత్తునిర్వహణ శాఖ వద్ద ఉన్న రూ.1000కోట్లను నిబంధనల ప్రకారం వ్యయం చేయాలని సీఎం సూచించారు. క్యూర్ పరిధిలోని మూడు మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో వర్షాకాలంలో రోడ్ పైవరద నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. నీరు నిలిచే 141ప్రదేశాలను గుర్తించి వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ నిర్మించాలని గతంలో నిర్ణయించామని, వాటి పురోగతిపైముఖ్యమంత్రిఅధికారులను ప్రశ్నించారు. ఇప్పటికే11వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పూర్తి చేశామని, మిగతా వాటి పనులుకొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ఆ పనులుయుద్ధప్రాతిపదికనచేపట్టాలని.. వాటి పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షించాలని సీనియర్ అధికారి జయేశ్రంజన్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. వర్షాకాలంలో నగరంలో సమస్యలపరిష్కారానికి ముగ్గురుకమిషనర్లు, మూడు నగరాల పోలీస్ కమిషనర్లుసమన్వయంతో ముందుకు సాగాలని సీఎం సూచించారు. వర్షాభావపరిస్థితులునెలకొన్నాహైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రంలో ఏ ప్రాంతాలోనూ తాగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతానికి ఎటువంటి ఇబ్బందులు లేవని అధికారులు సీఎంకు తెలియజేశారు. పరిస్థితికితగినట్లు తాగు నీరు, విద్యుదుత్పత్తి, సాగు నీరు, పారిశ్రామిక అవసరాలకు నీటి కేటాయింపులు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. విద్యుత్ శాఖ వర్షాకాలానికి అవసరమైన సామగ్రిని ముందుగానే సమీకరించుకోవాలని సీఎం సూచించారు. గాలిదుమ్ములు, భారీ వర్షాలతోట్రాన్స్‌ఫార్మర్లుదెబ్బతిన్నపుడు, లైన్లు తెగిపోయి సరఫరా నిలిచినప్పుడు తక్వణమే స్పందించి మరమ్మతులు పూర్తి చేసి సరఫరానుపునరుద్ధరించాలని ఆదేశించారు. జిల్లాల స్థాయిలో కలెక్టర్లు, ఎస్పీలు నిర్ణీత సమయంలో భేటీ అవుతూ ఉండాలనిముఖ్యమంత్రిఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. కలెక్టర్లు, ఎస్పీలు సమన్వయంతో ముందుకు సాగితే ప్రజాసమస్యలుపరిష్కారమవుతాయన్నారు. రాష్ట్ర స్థాయితో పాటు జిల్లా, మండల స్థాయిలోనూ రెవెన్యూ, పోలీసు, వైద్యారోగ్య, విద్యుత్, పంచాయతీరాజ్, పట్టణాభివృద్ధి శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగితే సమస్యలన్నీ పరిష్కారమవుతాయని సీఎం అన్నారు. సమీక్షలో ఎంపీ వేంనరేందర్ రెడ్డి, డీజీపీ సి.వి.ఆనంద్, వివిధ శాఖలఉన్నతాధికారులు సందీప్ కుమార్ సుల్తానియా, వికాస్ రాజ్, దాన కిశోర్, టి.కె.శ్రీదేవి, ఏ.వి.రంగనాథ్, నవీన్ మిట్టల్, సురేంద్ర మోహన్, క్రిస్టినాజోంగ్తూ, హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరికమిషనర్లు ఆర్.వి.కర్ణన్, సృజన, వినయ్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రైతులను ఆదుకోవడంలో పూర్తిగా నిర్లక్ష్యం

మూడవపెజీ తరువాయి..

మాత్రమే రీయింబర్స్‌మెంట్ చేస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం వల్లే తెలంగాణలో ఈ పరిస్థితి వచ్చిందని చెప్పారు. ధాన్యం రోడ్లపై కుప్పలు కుప్పలుగా పడి ఉందని అన్నారు. బీజేపీ ఆందోళనతో రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చిందని తెలిపారు. సోమవారం ఢిల్లీలో రాంచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని రాంచందర్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఎంత పంట పడిందనే సమాచారం కేంద్రానికి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రైతుల వద్ద ఉన్న పంటను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దునిద్ర పోవడంతోనే ధాన్యం కొనుగోళ్ల సమస్యలు వచ్చాయని విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లపై బీజేపీ పోరాటంతోనే ఆయా కొనుగోలు కేంద్రాలకు లారీలను రేవంత్ ప్రభుత్వం పంపుతోందని చెప్పారు. తెలంగాణ నుంచి కేంద్ర కమిటీలోకి ఎవరు వెళ్తారనే విషయంపై కేంద్ర హైకమాండ్ ఓ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. నేడు ఢిల్లీలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తామని రాంచందర్‌రావు తెలిపారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సహా బీజేపీ జాతీయ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొంటారని చెప్పారు. తెలంగాణ, కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే దిశగా తమ పార్టీ జాతీయ నాయకత్వం కార్యాచరణ రూపొందిస్తుందని తెలిపారు. తెలంగాణపై బీజేపీ జాతీయ నాయకత్వం దృష్టి సారించిందని అన్నారు. బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌పై పెట్టిన పోస్టర్లకు.. పార్టీలో గ్రూప్ తగాదాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. బీజేపీలో అంతర్గత కలహాలు సృష్టించాలనే ఈటలపై ఎవరో పోస్టర్లు పెట్టారని మండిపడ్డారు. పోస్టర్లు పెట్టిన వారిపై పార్టీపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే ఈ విషయంపై డీజీపీ, కమిషనర్‌కి ఫిర్యాదు చేశామని రాంచందర్‌రావు పేర్కొన్నారు.

## పబ్లిక్ సర్వీస్ కమిషన్‌పై అసత్య ప్రచారాలు

మూడవపెజీ తరువాయి..

బుర్రా వెంకటేశం అన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అందరికీ ఉద్యోగాలు ఇవ్వడం ఎప్పటికీ సాధ్యం కాదని, టీజీపీఎస్సీపై అసత్యాలు ప్రచారం చేసేవారు ఎప్పుడూ ఉంటారని అన్నారు. ఈ నెలలో 5 నుంచి 6 నోటిఫికేషన్లు విడుదల చేస్తామని చెప్పారు. ప్రభుత్వం నుంచి ప్రస్తుతం 3,800 ఉద్యోగ పోస్టుల భర్తీకి అనుమతులు వచ్చాయని చైర్మన్ తెలిపారు. అటవీ శాఖలో 3,093 పోస్టులను భర్తీ చేస్తామన్నారు. సింగిల్ పోస్ట్ ఖాళీలు 25 ఉన్నాయని పేర్కొన్నారు. ఈ పోస్టుల భర్తీ కోసం ఇకపై క్రమంతప్పకుండా రెగ్యులర్ గా నోటిఫికేషన్లు విడుదల చేస్తామన్నారు. ఇందులో భాగంగా ప్రతి నెల సగటున మూడు నోటిఫికేషన్లు ఇస్తామని, రేపే మూడు కొత్త నోటిఫికేషన్లను విడుదల చేస్తున్నామని ఆయన ప్రకటించారు. ఉద్యోగ నియామక పక్రియ ఏది ప్రారంభించినా, దానిని గరిష్టంగా ఒక ఏడాది లోపే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. అలాగే.. ఇకపైనిర్వహించే నియామక పరీక్షలన్నీ పూర్తిగా కంప్యూటర్ ఆధారిత ఆన్‌లైన్ మోడ్ లోనే జరుగుతాయని తెలిపారు. దీనివల్ల పేపర్ లీకేజీలకు అవకాశం ఉండదని, పరీక్ష పేపర్‌ను ముందే తయారు చేయడం అనేది ఇకపై ఉండదని చెప్పారు. వీలైతే అభ్యర్థులు పరీక్ష రాసిన వెంటనే ఎన్ని ప్రశ్నలకు సరైన సమాధానాలు రాశారో కూడా తెలిసిపోయేలా సాంకేతికతను తీసుకువస్తున్నట్లు హింట్ ఇచ్చారు. ఉద్యోగ నియామకాల్లో మొదట నోటిఫికేషన్, తర్వాత పరీక్ష, ఆపై మెరిట్ లిస్ట్, చివరిగా సెలక్షన్ లిస్ట్ అనే పారదర్శక విధానాన్ని ఖచ్చితంగా పాటిస్తామన్నారు. పరీక్షల్లో ఎలాంటి లోపాలు లేవనే నమ్మకాన్ని అభ్యర్థుల్లో కలిగించడానికే తామంతా పనిచేస్తున్నామని చెప్పారు.

ఇదే సమయంలో ఆయన ఒక ప్రాధాన్యత గల విషయాన్ని గుర్తుచేశారు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఉద్యోగం ఇవ్వడం సాధ్యం కాదని, కేవలం 0.1 శాతం మందికి మాత్రమే ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు. ఉద్యోగం రాని మిగతా వాళ్ళు కమిషన్‌పై దుష్ప్రచారం చేయడం సహజమేనని, అయితే అభ్యర్థులు అలాంటి వదంతులను నమ్మవద్దని ఆయన కోరారు. మొత్తానికి ÷ఉఖాఅ తీసుకొస్తున్న ఈ మార్పులు నిరుద్యోగుల్లో కొత్త ఆశలను రేకెత్తిస్తున్నాయి. ఇకపోతే మీడియాతో మాట్లాడకపోవడం కంటే మాట్లాడటమే మంచిదని భావిస్తున్నాం. అందుకే, ఇకపై 2, 3 నెలలకోసారి మీడియా సమావేశాలు నిర్వహిస్తాం. పరీక్షల విషయానికొస్తే కంప్యూటర్ బేస్డ్ పరీక్షల నిర్వహణెళి ఉత్తమమైంది. ఈ విధానంలో పరీక్షకు గంట ముందు కూడా ప్రశ్నాపత్రం రూపొందించవచ్చు. ఓఎంఆర్ పద్ధతిలో పరీక్ష నిర్వహణ చాలా క్లిష్టమైంది. పరీక్షల నిర్వహణలో అనేక సంస్కరణలు తెస్తున్నాం. టీజీపీఎస్సీ పరీక్షలన్నీ కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించే దిశగా వెళ్తున్నాం. ప్రతి నెలా 2, 3 నోటిఫికేషన్లు ఇస్తాం. ప్రస్తుతం 28 రకాల పోస్టులకు ఒక్కో ఖాళీ ఉంది. ఇంకో 25 రకాల పోస్టుల్లో 5 కంటే తక్కువ ఖాళీలు ఉన్నాయి. జూన్ 2న మూడు నోటిఫికేషన్లు విడుదల చేస్తాం. 3,800 పోస్టులకు ఆర్థిక శాఖ నుంచి అనుమతి వచ్చింది. 1,393 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పోస్టులు ఉన్నాయని బుర్రా వెంకటేశం తెలిపారు.

### కుటుంబంలో చిచ్చు పెట్టిన ఫోన్ ట్యాపింగ్

హైదరాబాద్,జూన్1( సాక్ష్యం): గత బిఆర్ఎస్ హయాంలో తన ఫోన్ మాత్రమే కాకుండా తన తల్లి, భార్య ఫోన్ నంబర్లను కూడా ట్యాప్ చేసినట్లు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆరోపించారు. సీఎల్పీ హాల్‌లో మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.'మీ భర్తతో మాట్లాడే విషయాలను వేరే వాళ్లు వింటే మీకు ఎలా ఉంటుంది?' అంటూ ఆయన ప్రశ్నించారు. తన తల్లి పెద్ద రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి అని పేర్కొన్న ఆయన.. కుటుంబ సభ్యుల వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడం బాధాకరమని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తమ కుటుంబ జీవితంపై తీవ్ర ప్రభావం చూపిందని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తెలిపారు. 'ఇంటికి వెళ్తే మా భార్య నన్ను తిడుతోంది. నీ వల్ల నా ఫోన్ కూడా ట్యాప్ చేశారని నా భార్య అడిగితే ఏం చెప్పలేకపోతున్నా' అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాల్లోకి రావడం వల్లే ఇలాంటి పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. 'బిజినెస్ చేసుకుంటూ ఉంటే బాగుండేది. రాజకీయాల్లోకి ఎందుకు వచ్చానా అని ఇప్పుడు ఆలోచిస్తున్నా' అని వ్యాఖ్యానించారు.

## వర్షాభావంపై రైతులకు అవగాహన

మూడవపెజీ తరువాయి..

నీటి పారుదల, పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్, ఆరోగ్య, హోం, హైడ్రా, విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. నైరుతి రుతుపవనాలతో వచ్చే వర్షపాతం, ఎల్‌నినో ప్రభావం, ఇతర అంశాలపై వాతావరణ శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తెలంగాణలో ప్రాజెక్టుల మెయింటెనెన్స్ పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. గేట్లు, నిర్వహణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టుల మెయింటెనెన్స్‌కు అవసరమైన నిధులు తక్షణమే విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారు. విపత్తు నిర్వహణ శాఖ వద్ద ఉన్న రూ.1000కోట్లను నిబంధనల ప్రకారం వినియోగించాలన్నారు. దెబ్బతిన్న రోడ్లు, కూలిపోయిన వంతెనల నిర్మాణానికి అవసరమైన నిధులు వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. విపత్తుల సమయంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం వాటిల్లినప్పుడు తక్షణమే అధికారులు స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ, నీటి పారుదల, పట్టణాభివృద్ధి, పంచాయతీ రాజ్, ఆరోగ్య, హోమ్, హైడ్రా, విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖల అధికారులు పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా రైతులకు వర్షాభావ పరిస్థితులపై ముందస్తు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. తక్కువ నీటితో సాగు చేయగల పంటలపై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని సూచించారు. అలాగే పంటల మార్పిడి, పంటల వైవిధ్యీకరణ వల్ల కలిగే ప్రయోజనాలను అన్నదాతలకు వివరించాలని అన్నారు.



రాష్ట్రంలోని ప్రాజెక్టుల నిర్వహణ, మరమ్మతుల పనులపై కూడా సీఎం ప్రత్యేకంగా ఆరా తీశారు. ప్రాజెక్టుల గేట్లు, ఇతర నిర్వహణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పనులకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని సంబంధిత శాఖలకు సూచించారు. భారీ వర్షాలు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా దెబ్బతిన్న రోడ్లు, కూలిపోయిన వంతెనల పునర్నిర్మాణానికి అవసరమైన నిధులను తక్షణమే విడుదల చేయాలని ఆదేశించారు. విపత్తుల సమయంలో ప్రాణనష్టం, ఆస్తి నష్టం, పశువుల నష్టం వంటి ఘటనలు చోటుచేసుకున్నప్పుడు అధికారులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా రామగుండం ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయ్యే యూరియా మొత్తం తెలంగాణ రైతుల అవసరాల కోసం కేటాయించాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.

## రాయదుర్గం భూముల ధరలకు రెక్కలు

మూడవపెజీ తరువాయి..

ఐటీ కారిడార్‌లో భూములకు ఉన్న భారీ డిమాండ్ మరోసారి స్పష్టమైంది. తాజాగా టీజీఐఐసీ 5.09 ఎకరాల భూమిని వేలానికి పెట్టగా, ఈ వేలం ద్వారా వెయ్యి కోట్ల రూపాయలకు పైగా ఆదాయం సమకూరింది. ఐటీ, వాణిజ్య రంగాల విస్తరణతో ఈ ప్రాంతంలో భూముల విలువలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఇదిలా ఉండగా, కేవలం రెండు రోజుల క్రితమే నిర్వహించిన మరో భూముల వేలంలో ఎకరాకు రూ.237 కోట్ల రికార్డు ధర పలికింది. ఆ వేలం ద్వారా టీజీఐఐసీకి రూ.1,490 కోట్ల ఆదాయం లభించింది. ÷ూజా వేలం, గత వేలం కలిపి రెండు విడతల్లో టీజీఐఐసీకి దాదాపు రూ.2,500 కోట్ల ఆదాయం సమకూరింది. రాయదుర్గం ఐటీ కారిడార్‌లో భూముల కోసం పెట్టుబడిదారులు, సంస్థలు తీవ్ర పోటీ పడుతుండటంతో భూముల ధరలు కొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి.

## నేడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

మూడవపెజీ తరువాయి..

సికింద్రాబాద్ లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వేడుకల్లో భాగంగా పరేడ్ గ్రౌండ్ చుట్టు పక్కల ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని మల్కాజ్ గిరి కమిషనరేట్ పోలీసులు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం12 గంటల వరకు పరేడ్ గ్రౌండ్స్ చుట్టుపక్కల ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నారు. బేగంపేట, సంగీత్ జంక్షన్, తిరుమలగిరి, బోయిన్ పల్లి వైపు వెళ్లేవారు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోలని ఈ సందర్భంగా సూచించారు. రోడ్లపై పార్కింగ్ చేయరాదని చెప్పారు. వేడుకల్లో ప్రభుత్వ కార్యవర్గంతో పాటు తెలంగాణ నలుమూలల నుంచి ప్రజానీకం పాల్గొంటున్న సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ట్రాఫిక్ ఆంక్షలతో పాటు రద్దీ ఎక్కువగా ఉండటంతో.. ప్రయాణీకులు ఆ రూట్లలో మెట్రో ప్రయాణం ఎంచుకోవడం మేలని పోలీసులు సూచించారు. వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చే వారు ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని వాటర్ బాటిల్ క్యారీ చేయాలని సలహా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాష్ట్ర ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ బిడ్డలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్న కేసీఆర్ వారికి నివాళులు అర్పించారు. తెలంగాణ ప్రజల మీద దశాబ్దాల పాటు సాగిన అణచివేతపై పోరాడి, అనేక అవాంతరాలను అధిగమించి, శాంతియుతమైన పార్లమెంటరీ పంథాలో, ప్రజాస్వామ్య యుతంగా కొట్లాడి స్వరాష్ట్రాన్ని




సాధించుకున్నామని కేసీఆర్ తెలిపారు. ఉమ్మడి పాలనలో తీవ్ర వివక్షకు గురై, దిక్కుతోచని స్థితిలో ఉన్న తెలంగాణను స్వయం పాలనలో ఒక దిక్సూచిలా మార్చుకున్నామని, 'పరిపాలన చేతగాదు' అని విమర్శించిన నోళ్లు మూతపడేలా ప్రగతి పాలనను అందించామని గులాబీ అధినేత గుర్తు చేశారు. నూతన రాష్ట్రంగా ఏర్పాటైన పదేండ్ల కాలంలోనే సకల జనుల సంక్షేమం, సమస్త రంగాల సమగ్ర ప్రగతిని సాధించి, తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుకున్నామని కేసీఆర్ వివరించారు.
సాగునీరు, తాగునీరు, విద్యుత్, వ్యవసాయం, విద్య వైద్యం తదితర సంక్షేమ రంగాల్లో తెలంగాణ సాధించిన ప్రగతి నేడు యావత్ దేశానికి ఆదర్శంగా నిలిచిందనీ కేసీఆర్ తెలిపారు. ఒకప్పుడు ఎడారిలా మారిన తెలంగాణను.. నేడు కోటి ఎకరాల మాగాణంగా మార్చి, అన్నపూర్ణగా తీర్చిదిద్దిన ఘనత నాటి పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని కేసీఆర్ ఘంటాపథంగా చెప్పారు. ప్రగతికి చిరునామాగా మారిన తెలంగాణ అస్తిత్వం తిరిగి మరోసారి ప్రమాదంలో పడకుండా అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సమాజాన్ని ఈ సందర్భంగా కేసీఆర్ హెచ్చరించారు. ప్రతీప శక్తుల నుండి తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదని కేసీఆర్ సూచించారు. తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ రక్షణ కవచంగా నిలుస్తుందని కేసీఆర్ పునరుద్ఘాటించారు. స్వరాష్ట్ర సాధనలోనూ, ఆ తర్వాతి పదేండ్ల పునర్నిర్మాణంలోనూ చూపిన స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలనీ కోరిన ఆయన.. అన్ని వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు మరింత గుణాత్మకంగా పెరిగే దిశగా పాలనా ప్రాధాన్యతలను ఎంచుకోవాలనీ సూచించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధితో అమలు చేస్తూ, వారిలో విశ్వాసం నింపాల్సిన బాధ్యత ప్రస్తుత పాలకులపై ఉందని కేసీఆర్ మరోసారి స్పష్టం చేశారు. తెలంగాణ రైతన్న సంక్షేమం వ్యవసాయాభివృద్ధి నిరంతరం కొనసాగించాల్సిన బాధ్యతను పాలకులు విస్మరించకూడదని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రం నిరంతరం ప్రగతి పథంలో దూసుకుపోవాలని, పచ్చని పాడి పంటలతో వర్ధిల్లాలని కేసీఆర్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆకాంక్షించారు. ల్గ÷తాంగం, శ్రమజీవులు, సబ్బండ వర్గాలు, సకల జనుల జీవితాలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్టు కేసీఆర్ పేర్కొన్నారు.

### జేఈఈ అడ్వాన్స్‌లో

# నాచారం విద్యార్థి కాన్షిరామ్ ప్రతిభ

**- ఆల్ ఇండియా స్థాయిలో 5407వ ర్యాంకు సాధన**



**ఉప్పల్, జూన్ 1 ( సాక్ష్యం):** దేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక సాంకేతిక విద్యాసంస్థలైన ఐఐటీల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్--2026 పరీక్షలో నాచారానికి చెందిన విద్యార్థి నల్లా కాన్షిరామ్ విశేష ప్రతిభ కనబరిచాడు. ఆల్ ఇండియా స్థాయిలో 5407వ ర్యాంకు సాధించి ఐఐటీలో ప్రవేశానికి అర్హత సాధించాడు. దేశవ్యాప్తంగా మే 17న నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షకు సుమారు 1.90 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో కాన్షిరామ్ మెరుగైన ప్రతిభతో ఉత్తీర్ణత సాధించి మంచి ర్యాంకును కైవసం చేసుకున్నాడు. ఇదిలా ఉండగా, ఏప్రిల్‌లో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ పరీక్షకు దేశవ్యాప్తంగా సుమారు 13 లక్షల మంది విద్యార్థులు హాజరుకాగా, అందులో సుమారు 2 లక్షల మంది మాత్రమే అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించారు. నల్లా కాన్షిరామ్ 92 పర్సంటైల్ సాధించి జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షకు అర్హత పొందాడు. ఈ సందర్భంగా తన విజయానికి సహకరించిన కళాశాల అధ్యాపకులు, కోచింగ్ సంస్థ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నల్లా రాధాకృష్ణ, చీరాల అన్నపూర్ణలకు కాన్షిరామ్ కృతజ్ఞతలు తెలిపాడు. భవిష్యత్తులో ప్రతిభావంతమైన ఇంజనీర్‌గా ఎదిగి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావడమే తన లక్ష్యమని పేర్కొన్నాడు. కాన్షిరామ్ సాధించిన ఈ విజయం పట్ల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల పై సమీక్ష

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్ ) 1 జూన్** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో జూన్ 1 నుండి 12వ తేదీ వరకు నిర్వహించనున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ , అదనపు కలెక్టర్ నగేష్ డీఎఫ్ఓ జోజి, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు తో కలిసి కలెక్టరేట్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి జో.జి తో కలిసి కార్యక్రమాల నిర్వహణ, కార్యాచరణ ప్రణాళిక, ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపు చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమసింగ్ మాట్లాడుతూ జూన్ 1 నుంచి 12 వరకు జిల్లావ్యాప్తంగా మొక్కల నాటడం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీలు, విద్యా సంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు, ప్రకృతి సంరక్షణపై చర్చా వేదికలు, స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థలు, గ్రామస్థాయిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు అందరూ కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లక్ష్యాలకు అనుగుణంగా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ సంబంధించిన గోడ పోస్టర్స్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అటవీశాఖ, రేంజ్ ఆఫీసర్స్ వ్యవసాయ, వైద్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ సభను విజయవంతం చేయాలి

**పార్టీ శ్రేణులకు జింకల మల్లేష్ పిలుపు**



**సికింద్రాబాద్, జూన్ 2 (సాక్ష్యం):** సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుడు, టీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి జింకల మల్లేష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తార్నాకలో సోమవారం ఆయన మాట్లాడుతూ, జూన్ 3న సీతాఫలమండిలోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న విస్తృత స్థాయి సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే.టి. రామారావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై పోరాట కార్యక్రమాలు, సంస్థాగత బలోపేతం అంశాలపై ఈ సమావేశంలో కీలక చర్చలు జరుగనున్నాయని పేర్కొన్నారు. అదే విధంగా ఓటర్ల సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్)ను పార్టీ నాయకులు, కార్యకర్తలు అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలని కోరారు. అలాగే పార్టీ సంస్థాగత సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల ఆకాంక్షల సాధన కోసం నిరంతరం పనిచేస్తోందని, కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని జింకల మల్లేష్ అన్నారు. బూత్ స్థాయి కార్యకర్తలు, బూత్ ఇన్‌చార్జ్‌లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ మార్గదర్శకత్వంలో పార్టీ మరింత బలోపేతమవుతుందని, రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన పేర్కొన్నారు.

### ఎంఎంసీ కమిషనర్‌తో పెండింగ్

## బిల్లులపై కాంట్రాక్టర్ల ప్రతినిధుల భేటీ

**డిసెంబర్ వరకు బకాయిల చెల్లింపులకు హామీ**



**ఒసికింద్రాబాద్,జూన్ 1 (సాక్ష్యం):** ఎంఎంసీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు, బడ్జెట్ కేటాయింపులు మరియు కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బకాయిల అంశాలపై ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డితో కాంట్రాక్టర్స్ అసోసియేషన్ మల్కాజిగిరి ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పెండింగ్ బిల్లుల సమస్యను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారు. సమస్య పరిష్కారానికి ఐదు రోజుల సమయం ఇవ్వాలని కోరిన కమిషనర్, డిసెంబర్ నెల వరకు ఉన్న పెండింగ్ బిల్లుల చెల్లింపులను క్లియర్ చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ఈ అంశంపై మరింత సమగ్రంగా చర్చించేందుకు వచ్చే మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ఇంజనీరింగ్, ఫైనాన్స్ శాఖల అధికారులతో కలిసి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి అధికారులు ముందుకు రావడం పట్ల అసోసియేషన్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. త్వరితగతిన బిల్లుల చెల్లింపులు పూర్తవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కాంట్రాక్టర్స్ అసోసియేషన్ మల్కాజిగిరి అధ్యక్షుడు ఎం. నరసింహ, ప్రధాన కార్యదర్శి గండికోట ఆనంద్ కుమార్, ఉపాధ్యక్షులు శివరాం, రూపాని వెంకన్న, గుర్రం ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్ ) 1 జూన్** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తైనట్లు లిజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు. ఈ నెల 2 వ తేదీ మంగళవారం , జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి డీఎస్పీ ప్రసన్నకుమార్, డిపిఆర్ఓ రామచంద్ర రాజు తో కలిసి జిల్లా కలెక్టర్ అవతరణ దినోత్సవ ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి ఒక్కరికి తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నేపథ్యంలో సభా ప్రాంగణం, వేదిక, అతిథుల కూర్చునే ఏర్పాట్లు, పార్కింగ్, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, భద్రత, తదితర అంశాలపై దిశా నిర్దేశం చేశారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలు, ప్రజాప్రతినిధులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, వేడుకలు విజయవంతం అయ్యేలా కృషి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రేపు (జూన్ 02) జరగనున్న కార్యక్రమం వివరాలిలా ఉన్నాయి.. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 7:45 గంటలకు లిముఖ్య అతిథి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి గారు తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తారు. 8 గంటల నుంచి 8:10 గంటల లోపు జాతీయ జెండాను ఆవిష్కరించాక, పోలీస్ శాఖచే గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం 8:10 గంటల నుంచి 8:30 గంటల వరకు జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ముఖ్య అతిథి ప్రసంగపాఠం చదివి వినిపిస్తారు. ఈ సందర్భంగా 8:30 గంటల నుంచి 8:45 వరకు జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులతో తెలంగాణ రాష్ట్ర సాధనను స్ఫురింపజేసే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ 8:45 గంటల నుంచి 9 గంటల వరకు అమరవీరులకు సన్మానం వివిధ కార్యక్రమాలు ఉంటాయన్నారు.

# పొగాకు రహిత సమాజ నిర్మాణం కోసం పాటుపడాలి

- పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని
ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని యువత అలవాటు చేసుకోవాలి
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్ ) 1జూన్** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం (31 మే 2026) సందర్భంగా జిల్లాలో పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వైద్య, విద్య, రవాణా, పోలీస్, అధికారులు తో కలెక్టర్ ప్రతి మాసింగ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. పొగాకు మరియు పొగాకు ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని, క్యాన్సర్, గుండె జబ్బులు, పక్షవాతం, ఊపిరితిత్తుల వ్యాధులు, నోటి సంబంధిత వ్యాధులు మరియు అకాల మరణాలకు ప్రధాన కారణమవుతుందని తెలిపారు. అలాగే, పొగ త్రాగని వ్యక్తులు కూడా పరోక్ష ధూమపానం **(Second-hand Smoke)** వల్ల అనేక ఆరోగ్య సమస్యలకు గురవుతారని పేర్కొన్నారు. ముఖ్యంగా పాఠశాలలు కళాశాలల వద్ద పాన్ బడ్డీలు ఉంటాయని అక్కడ పొగాకు ఉత్పత్తులు లేకుండా పోలీస్ శాఖ విద్యాశాఖ సమన్వయంతో పగడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాలను అలవర్చుకోవాలని సూచించారు. పొగాకు రహిత సమాజ నిర్మాణం కోసం ఆరోగ్య శాఖ నిరంతరం అవగాహన కార్యక్రమాలు, చట్ట అమలు చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డీఎస్పీ ప్రసన్నకుమార్, నాన్-కమ్యూనికేబుల్ డిసీజ్ **(Non-Communicable Disease)** ప్రత్యేక అధికారి డాక్టర్ జ్ఞానేశ్వర్, సీఎం ఓ రాజు, జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, డిడబ్ల్యూవో హేమ భార్గవి, డిపిఆర్ఓ రామచంద్ర రాజు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మెదక్ ఇండియన్ రెడ్ క్రాస్

# సొసైటీ ప్రజలకు అందించే ఆరోగ్య సేవలు బేష్

- నిరుపేదలందరికి సంపూర్ణ ఆరోగ్యం అందించే దిశగా అడుగులు
- ఆరోగ్య పరీక్షల నిర్వహించుకున్న కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్) 1 జూన్** కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ , సౌజన్యంతో మెడిసిటీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మేడ్చల్ వారి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరము, నిర్వహించారు. మేడ్చల్ మెడిసిటీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి అవసమైన వారికి ఉచిత మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ అదనపు కలెక్టర్ నగేష్ వైద్య పరీక్షలు నిర్వహించుకుని ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదలందరికి సంపూర్ణ ఆరోగ్యం అందించే దిశగా రెడ్ క్రాస్ సొసైటీ ముందుకు వచ్చిందని ఈరోజు వైద్య శిబిరం ఏర్పాటు చేసి జిల్లా అధికారులతో పాటు ప్రజలకు అన్ని పరీక్షలు నిర్వహించుకున్నారని , అలాగే ఉచితంగా మందులు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. శ్రీరాం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి టి. సుభాష్ చంద్రబోస్, కోశాధికారి డి.జి శ్రీనివాస్ శర్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్. శ్రీనివాస్ రావు, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు దేమే యాదగిరి, ఎస్సై సత్యనారాయణ, సభ్యులు శంకర్ దయాళ్ చారి, తోట శ్రీనివాస్, వేణు పాల్గొని పేషంట్లకు సేవలందించారు.

# ఆర్మూర్‌లో దొంగతనం కేసులో ముగ్గురు నేరస్తులు అరెస్ట్

**- రూపాయలు 31,48,000 సొత్తు స్వాధీనం**





**ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ జూన్ 1:** ఆర్మూర్ పట్టణంలో పలు దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు నిందితులను ఎట్టకేలకు పోలీసులు పట్టుకొని,31,48,000 రూపాయల విలువ గల బంగారం సొత్తును స్వాధీనపరుచుకున్నట్లు సోమవారం నిజాంబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడించారు. విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి దొంగతనానికి పాల్పడిన ముగ్గురు నిందితులను, వారు చేసిన దొంగతనాలను వివరించారు.ఞా1 -- విజయ్ అగర్వాల్ వా/శీ రాకేష్ కుమార్ అగర్వాల్, వయస్సు: 38 సంవత్సరాలు, కులం: మార్వాడి, వృత్తి: వ్యాపారం, నివాసము ఆర్మూర్ పట్టణంలోని మహాలక్ష్మి కాలనీ.ఞా2 -- సల్మాన్ ఖాన్ అలియాస్ ఖలీలుల్ల వా/శీ మహమ్మద్ సర్వర్ ఖాన్, వయస్సు: 25 సం.లు, కులం: ముస్లిం, వృత్తి: టైల్స్ పని, =/శీ రోడ్ నెంబర్ .14, నందినగర్ బస్ స్టాప్, బంజారాహిల్స్, హైదరాబాద్. ఞా3 -- మంజల్ సాయి కుమార్ వా/శీ నాగేంద్ర, వయస్సు: 28 సంవత్సరాలు, కులం: వడ్డెర, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, =/శీ ఎ.చీశీ. 8-2-293/50/ఞా, శ్రీ వేంకటేశ్వర నగర్, రోడ్డు నెంబర్ 14, బంజారాహిల్స్, హైదరాబాద్. ఞా4 -- శ్రీహరి ళిపరారీలో ఉన్న నిందితుడురి స్వాధీన పరుచుకున్న సొమ్మును గురించి వివరిస్తూ 01) తొమ్మిది బంగారం ముద్దలు, 580 గ్రాములు,

**02) బంగారంచైన్, 10గ్రాములు,**

**03) రెండు వెండి లక్ష్మి బిళ్ళలు 300 గ్రాములు,**

**04) వెండి ప్లేట్ - 50 గ్రాములు,**

**05) 19,33,000/- రూపాయల నగదు**

**06) 2 సెల్ ఫోన్లు. స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు.**

తేది 24.05.2026 నాడు ఆర్మూర్ పట్టణంలో జరిగిన 41,31,500/- రూపాయల విలువైన బంగారం, వెండి, నగదు చోరీ కేసులో ఒక టీంను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టగా, ఈరోజు అనగా తేది. 01.06.2026 నాడు ఉదయం సుమారు 9 గంటలకు, ఆర్మూర్ నగరంలోని బ్రాహ్మణపల్లి ః రోడ్డు వద్ద కొందరు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉన్నారని వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు వెంటనే అట్టి బ్రాహ్మణపల్లి ః రోడ్డు వద్దకు వెళ్లి తనిఖీ చేపట్టగా అక్కడ పైన తెలిపిన ముగ్గురు వ్యక్తులు ఒక బ్యాగును కలిగి ఉన్నారు. వారి తీరు అనుమానాస్పదంగా ఉండడంతో విచారణ చేయగా, అందులో ఆర్మూర్ నగరానికి చెందిన ఞా1- విజయ్ అగర్వాల్ అనే వ్యక్తి తన బాబాయ్ ఇంట్లో దొంగతనం చేయడానికి ఒక పథకం రచించి అట్టి పథకాన్ని అమలుపరచడానికి ముగ్గురు వ్యక్తులను కొంత డబ్బులకు బేరం కుదుర్చుకుని , ఆర్మూర్ నగరంలోని మహాలక్ష్మి కాలనీలో గల తన బాబాయ్ కుటుంబ సభ్యులు అందరూ వేములవాడ దేవస్థానానికి వెళ్లిన రోజు వారి ఇంట్లో ఞా2 సల్మాన్ ద్వారా పైన తెలిపిన విలువైన బంగారం వెండి మరియు నగదును దొంగతనం చేయించి , ఈరోజు అట్టి దొంగిలించిన సొత్తును తీసుకోవడానికి ఆర్మూర్ లోని బ్రాహ్మణపల్లి ః రోడ్డు వద్దకు రాగా వారిని అదుపులోకి తీసుకున్నామ ఆయన తెలిపారు. దొంగతనం చేసిన నగదులో నుండి ఞా2 సల్మాన్ తన అవసరాలకు 1,00,000/- రూపాయలను వాడుకోగా , ఞా3 - మంజల్ సాయి కుమార్ 83,500/- రూపాయలను తన అవసరాలకు వాడుకోగా, పరారీలో ఉన్న ఞా4 -- శ్రీహరి వద్ద 8,00,000/- వద్ద ఉన్నాయి.

నిందితుడు ఞా1- విజయ్ అగర్వాల్ నుండి పోలీసులు పైన తెలిపిన సొత్తును స్వాధీన పరుచుకొనసైనది. అయితే ఞా1- విజయ్ అగర్వాల్ గతంలో కింద పేర్కొన్న పలు కేసులలో నిందితుడిగా ఉండటంతో అతనిపై ఆర్మూర్ పోలీస్ స్టేషన్ లో రౌడీ షీట్ తెరవనైనది.

1. Cr.No. 385/2013 U/Sec 147 148, 307 r/w 149 IPC
2. Cr.No.. 236/2014, U/Sec 323, 506, 509 IPC
3. Cr.No. 245/2015, U/Sec 384 IPC
4. Cr.No.. 277/2017, U/Sec 110 [E] CrPC
5. Cr.No. 247/2019, U/Sec 110 [E] CrPC
6. Cr.No.. 02/2020, U/Sec 110 [E] CrPC
7. Cr.No. 269/2020, U/Sec 110 [E] CrPC

ఈ కేసును చేదించడంలో జె. వెంకటేశ్వర్ రెడ్డి, ఏసీ పిఆర్మూర్, పి. సత్యనారయణ, ఇన్స్పెక్టర్, వాూ ఆర్మూర్ టౌన్, శ్రీ పి. డి. సాయినాథ్, ఇన్స్పెక్టర్, జజూ మరియు అతని టీం, అమరేంధర్/ఎజ-15, కిరణ్ కుమార్/ూజ-1351, సతీష్/ూజ-617, అశోక్/ూజ-1937, అన్వేష్/ూజ- 390, లను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి సాయి చైతన్య ఐపీఎస్ అభినందించారు.

## ఉస్మానియా ఉద్యమ జ్ఞాపకాలే నా జీవితానికి స్ఫూర్తి

– తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా జింకల మల్లేష్ భావోద్వేగం







**సికింద్రాబాద్, జూన్ 2 (సాక్ష్యం):** తెలంగాణ రాష్ట్రం సాధించడంలో విద్యార్థులు, ఉద్యమకారులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని తెలంగాణ ఉద్యమ నాయకుడు, టీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి జింకల మల్లేష్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల వద్ద సోమవారం మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ కోసం సాగిన ఉద్యమంలో తాను చురుకుగా పాల్గొన్న రోజులను గుర్తు చేసుకున్నారు. ఉద్యమ సమయంలో నిర్వహించిన ర్యాలీలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాల్లో పాల్గొని జైలు జీవితం కూడా అనుభవించిన విషయాన్ని ఆయన స్మరించుకున్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యార్థి లోకం చూపిన తెగువ, ప్రజల అచంచల సంకల్పం, ఉద్యమ నాయకత్వం ప్రదర్శించిన పట్టుదల కారణంగానే తెలంగాణ సాకారమైందన్నారు. ఉద్యమ సమయంలో మాజీ మంత్రులు పద్మారావు గౌడ్, కేటీఆర్, హరీష్ రావు తదితర నాయకులతో కలిసి పనిచేసిన అనుభవాలను గుర్తు చేసుకుంటూ, తెలంగాణ ఉద్యమ చరిత్రలో ఉస్మానియా విశ్వవిద్యాలయం పాత్ర ఎనలేనిదని అన్నారు.తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి, యువత భవిష్యత్, రైతుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి భావితరాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పిస్తూ, రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## బాధితుల పక్షాన నిలిచిన సాయిజెన్ శేఖర్

### రోడ్డు ప్రమాద బాధితులకు ఆర్థికసాయం అందజేత



**సికింద్రాబాద్, జూన్ 1 ( సాక్ష్యం):** ఇటీవల రాఘవేంద్రనగర్ పోచమ్మ గుడి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితులు గొలుసుల శోభ, కుంచం రాజులకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాయిజెన్ శేఖర్ అండగా నిలిచారు.బాధితుల చికిత్స కోసం డీఈ ఉమామహేశ్వరి ద్వారా రూ.31,500, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్ ద్వారా రూ.20,000 ఆర్థిక సహాయం అందేలా చర్యలు చేపట్టారు. అదేవిధంగా మానవతా దృక్పథంతో సాయిజెన్ శేఖర్ స్వయంగా రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు.అంతేకాకుండా బాధితుల వైద్య ఖర్చులు తగ్గించే దిశగా శివ నర్సింగ్ హోమ్ వైద్యుడు డాక్టర్ రమేష్‌తో మాట్లాడి మరో రూ.20,000 వరకు బిల్లులను తగ్గించేందుకు కృషి చేశారు. దీంతో బాధిత కుటుంబాలకు గణనీయమైన ఉపశమనం లభించింది. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు సాయిజెన్ శేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి సహాయం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాచారం డివిజన్ మాజీ అధ్యక్షుడు మేకల ముత్యం రెడ్డి, విఠల్ యాదవ్, గొలుసుల ఎల్లయ్య, గొలుసుల వెంకటయ్య, కుంచపు పల్లపు రాజు, చంద్రమౌళి, రాజు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 59వ జన్మదిన వేడుకలు



**చౌటుప్పల్ జూన్ 1 (సాక్ష్యం)** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 59వ జన్మదిన వేడుకలు చౌటుప్పల్ మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో చౌటుప్పల్ మండల, మున్సిపాలిటీ ప్రజల మధ్యన తన సతీమణి లక్ష్మితో కలిసి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఎమ్మెల్యే తన సతీమణితో కలిసి కేక్ కట్ చేయగా, చౌటుప్పల్ మండలం, మున్సిపాలిటీలోని ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు, తన జన్మదిన వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పారిశుద్ధ కార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, మండల, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నరసింహ గౌడ్,మండలంలోని వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, మున్సిపాలిటీలోని పలు వార్డుల కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.







### ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో

## విలీనం చేసే అపాయింటెడ్ తేదీని ప్రకటించాలి

– తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్



**హైదరాబాద్, జూన్ , (సాక్ష్యం న్యూస్)** టిజి ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే అపాయింటెడ్ తేదీని ఈ నెల 2వ తేదీ ( నేడు ) తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున ప్రకటించాలని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ డిమాండ్ చేశారు. తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద మహా దీక్ష జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ మాట్లాడుతూ... మే ఒకటో తేదీ ముఖ్యమంత్రి అన్ని యూనియన్ల అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశంలో మీకు ముందుగ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలా ? లేకపోతే యూనియన్ ఎన్నికలు నిర్వహించాల ? ఏది కావాలో ఆ నిర్ణయాన్ని ఎండికి తెలియచేయాలని చెప్పారన్నారు. ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయాలని అన్ని యూనియన్లు రాతపూర్వకంగా తెలియచేశారన్నారు. కానీ రవాణా శాఖ మంత్రి ఆ విషయాన్ని పరిగణలోకి తీసుకోకుండా ముందుగా ఎన్నికలు నిర్వహిస్తానని చెప్పడంతో ఆర్టీసి ఉద్యోగాలు అయోమయానికి గురయ్యారని తెలిపారు.రవాణా శాఖ మంత్రి పున: పరిశీలించి ముందుగా ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని, దానికి సంబంధించిన అపాయింటెడ్ తేదీని ఇవ్వాలని కోరారు. లేనిచో తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష చేపడుతుందని హనుమంతు ముదిరాజ్ తెలిపారు. మహా దీక్షకు ఆర్టీసీ సమాఖ్య నాయకులు రాజి రెడ్డి హాజరై మాట్లాడుతూ... ఈ నెల 2వ తేదీన వీలిన ప్రకటన చేయకుంటే తదుపరి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి కార్యాచరణ చేపడుతామని అన్నారు. టిజెఎంయు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ స్వాములయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనయ్య, గోలి రవీందర్, రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రెటరీ ప్రేమ్ నాథ్, రాష్ట్ర కార్యదర్శులు జీవన్ రామ్, నరేందర్, సంపత్ కుమార్, అతిఖ్ తదితరులు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వము తాత్సారం చేయకుండా వెంటనే అపాయింటెడ్ తేదీని ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ జోనల్ ప్రెసిడెంట్ కృష్ణ, సిటీ రీజినల్ సెక్రెటరీ బుల్లెట్ పాండు, సికింద్రాబాద్ రీజినల్ సెక్రెటరీ చెన్నయ్య, సమాఖ్య నాయకులు సాయి రెడ్డి, జకరయ్య, మహబూబ్‌నగర్ రీజినల్ సెక్రెటరీ నాగేంద్ర గౌడ్, వివిధ డిపో అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకల్లో

## ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





**నారాయణఖేడ్ జూన్ 01( సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకలు ఈరోజు అత్యంత వైభవంగా జరిగాయి. పట్టణంలోని పలు వార్డుల్లో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కర్ , నారాయణఖేడ్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మున్సిపల్ కమిషనర్ ప్రశాంతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్ల వద్ద రిబ్బన్లు కట్ చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి, లబ్ధిదారులతో కలిసి వారు గృహప్రవేశాలు చేయించారు. గృహప్రవేశాలు చేసుకున్నజుబేదా బేగం (6వ వార్డు, అన్నారా షాపింగ్ మాల్ వెనుక భాగం)షబానా బేగం (6వ వార్డు, ఎడ్ల బజార్ సమీపంలో)సబియా బేగం (ఇస్లామిక్ స్కూల్ ఎదురుగా)యు. శేఖర్ (9వ వార్డు, భవానీ గ్రాఫిక్స్ వెనుక భాగం)పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వం ధ్యేయం ఈ సందర్భంగా ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజల సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకెళ్తోందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ గూడు కల్పించాలనే సంకల్పంతో నియోజకవర్గంలో గృహ నిర్మాణాలను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. కొత్త ఇళ్లలోకి అడుగుపెడుతున్న లబ్ధిదారుల కుటుంబాలకు వారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ ప్రజాప్రతినిధులు, నారాయణఖేడ్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, వినోద్ పాటిల్ మాజీ పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, పండు రెడ్డి మాజీ ఎంపీటీసీ,మున్సిపల్ రుక్మిణి గోపాల్ రెడ్డి, బి.రాజు,మహేష్, లక్ష్మణ్, మైతబ్, గోపాల్, వివేకానంద మహేందర్, సుబుర్, మున్సిపల్ కౌన్సిలర్లు,కోప్షన్ సభ్యులు ముంతాజ్ సెట్, పురంజన్,వీర్ శెట్టి,కాంగ్రెస్ నాయకులు, వివిధ విభాగాల అధికారులు, వార్డు ప్రజలు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## చెట్టు లేని భూమి శ్మశానం..చెట్టు ఉన్న భూమి స్వర్గం..

### ఓ మర మనిషిసృష్టిలో పచ్చదనం గొప్పదనం ఎంతో తెలుసా..?

**మార్కాపురం జిల్లా బ్యూరో : సాక్ష్యం** ఓ మర మనిషి..! నీ జీవితం పరుగులో ఉంది. డబ్బు వెంట,హోదా వెంట,పేరు వెంట పరుగులు తీస్తున్నావు.కానీ ఒక్కసారి ఆగు. నీ చుట్టూ ఉన్న పచ్చదనాన్ని చూశావా..?ఆ చెట్లు,ఆ పైరులు,ఆ కొండలు లేకపోతే నీ పరుగు ఆగిపోతుందని తెలుసా..?సృష్టిలో పచ్చదనం అంటే అలంకారం కాదు,అదే ఆధారం.అది లేనిదే మనిషి మనుగడ లేదు.

**పచ్చదనం – ప్రాణానికి ఆధారం..**

మనిషి బతకడానికి మూడు ముఖ్యమైనవి కావాలి – గాలి,నీరు,ఆహారం.ఈ మూడింటినీ ఇచ్చేది పచ్చదనమే.చెట్లు పగటిపూట పీల్చుకున్న కర్బన వాయువును ప్రాణవాయువుగా మార్చి మనకు ఇస్తాయి. ఒక పెద్ద మర్రిచెట్టు రోజుకు నలుగురు మనుషులకు సరిపడా ప్రాణవాయువును ఇస్తుంది. మనం పీల్చే ప్రతి ఊపిరిలో చెట్టు చేసిన సహాయం ఉంది.పచ్చదనం లేకపోతే భూమి మీద ప్రాణి జాతి నశిస్తుంది.

**పచ్చదనం – నీటికి మూలం..**

వర్షం కురిసిన వెంటనే నీరు పారిపోకుండా భూమిలో ఇంకేలా చేసేది చెట్ల వేళ్లే.చెట్లు భూమిని గట్టిగా పట్టుకుని,నీటిని ఒడిసిపట్టి, భూగర్భ జలాలను పెంచుతాయి.అడవులు ఉంటేనే వర్షాలు కురుస్తాయి.అడవులు నరికితే కరువు వస్తుంది,కాలుష్యం పెరుగుతుంది,వాతావరణం మారుతుంది. కాబట్టి చెట్టు అంటే నీటి బ్యాంకు.నీరు ఉంటేనే పంట పండుతుంది,పంట పండితేనే మనిషి బతుకుతాడు.

**పచ్చదనం – జీవైవిధ్యానికి నిలయం**

ఒకే ఒక చెట్టు నూరు రకాల జీవులకు ఇల్లు. పక్షులు గూళ్లు కట్టుకుంటాయి,ఉడతలు ఆడుకుంటాయి,పురుగులు జీవిస్తాయి. పచ్చదనం నశిస్తే ఈ జీవులన్నీ నశిస్తాయి. గొంగళి పురుగు లేకపోతే సీతాకోకచిలుక రాదు.తేనెటీగ లేకపోతే పంటకు పరాగ సంపర్కం జరగదు.అంటే పచ్చదనం అనేది ఒక గొలుసు.ఆ గొలుసులో ఒక్క కడ్డీ తెగిపోయినా మొత్తం గొలుసు విలువ కోల్పోతుంది.

**పచ్చదనం – మానసిక ఆరోగ్యానికి మందు**

ఆధునిక కాలంలో మనిషి మానసిక ఒత్తిడితో బాధపడుతున్నాడు.వైద్య శాస్త్రం చెబుతోంది పచ్చని ప్రకృతిని చూస్తే మనిషి మనసు ప్రశాంతంగా ఉంటుందని,రక్తపోటు తగ్గుతుందని.ఆసుపత్రి గది కిటికీలోంచి చెట్టు కనిపిస్తే రోగి త్వరగా కోలుకుంటాడని పరిశోధనలు చెబుతున్నాయి.పచ్చదనం కళ్లకు చల్లదనం ఇస్తుంది,మనసుకు శాంతిని ఇస్తుంది.

**పచ్చదనం నశిస్తే వచ్చే నష్టం**

మనిషి అభివృద్ధి పేరుతో అడవులను నరుకుతున్నాడు,కొండలను పిండుతున్నాడు, పొలాలను కాంక్రీటు అడవులుగా మారుస్తున్నాడు.ఫలితంగా వాతావరణం వేడెక్కుతోంది,వర్షాలు సరిగా కురవడం లేదు, కొత్త కొత్త రోగాలు వస్తున్నాయి.వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి.ఇవన్నీ పచ్చదనం నశించడం వల్లనే.

**మన కర్తవ్యం ఏమిటి..?**

**పచ్చదనాన్ని కాపాడుకోవడం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు,ప్రతి మనిషి బాధ్యత.**

1. ప్రతి మనిషి సంవత్సరానికి కనీసం ఐదు మొక్కలు నాటాలి.
2. పుట్టినరోజు,పెళ్లిరోజు,ఇతర శుభకార్యాలకు మొక్కలు నాటి సంబరం చేసుకోవాలి.
3. ఇంటి చుట్టూ,బడి ఆవరణలో,రోడ్డు పక్కన చెట్లు పెంచాలి.
4. ఉన్న చెట్లను నరికివేయకుండా కాపాడాలి.

**ఉపసంహారం...**

పచ్చదనం నరికితే కన్రలు వస్తాయి.పచ్చదనం పెంచితే జీవితాలు వస్తాయి.చెట్టు నాటడం అంటే ఒక ప్రాణాన్ని కాపాడడం.చెట్టు పెంచడం అంటే రేపటి తరానికి ఊపిరి ఇవ్వడం.

కాబట్టి ఓ మర మనిషి..! గుర్తుంచుకో.నీకు నీవు ఏదైనా గొప్ప పని చేయాలనుకుంటే, ఏదైనా గొప్ప ఆస్తి వదిలి వెళ్లాలనుకుంటే,ఒక చెట్టు నాటి వెళ్లు.రేపు నీ మనవడు ఆ చెట్టు నీడలో కూర్చుని నీ పేరు చెప్పుకుంటాడు. అదే అసలైన గొప్పదనం.

**చెట్టు లేని భూమి – శ్మశానం.చెట్టు ఉన్న భూమి – స్వర్గం..పచ్చదనం ఉంటేనే ప్రాణం ఉంది.ప్రాణం ఉంటేనే మనిషి ఉన్నాడు.**

### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు

## సందర్భంగా అనాధ ఆశ్రమంలో అనాధలకు అన్నదానం

**చౌటుప్పల్ జూన్ 1 (సాక్ష్యం )** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 59వ పుట్టినరోజు సందర్భంగా.. చౌటుప్పల్ మండల కేంద్రంలోని అమ్మానాన్న అనాధ ఆశ్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అనాధలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పుణ్య లింగేశ్వర స్వామి దేవాలయంలో ఆ మహా శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిత్యం ప్రజల బాగోగులు చూసే ప్రజా నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు కలకాలం కన్నుల పండుగగా ఆయురారోగ్యాలతో జరుపుకోవాలని ఆ స్వామిని వేడుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి అనాధలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, మండల, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నరసింహ గౌడ్,మండలంలోని వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, మున్సిపాలిటీలోని పలు వార్డుల కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.







## శివాలయంలో స్పటిక లింగానికి పూజలు

**యాదగిరి కొండ సాక్ష్యం న్యూస్..**
యాదాద్రి అనుబంధ ఆలయం శివాలయంలో శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వరుని ఆలయంలో సోమవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు..యాదాద్రి కొండ పై అనుబంధ దేవాలయం శివాలయంలో పర్వత వర్ధిని శ్రీ రామలింగేశ్వరుడు కి అర్చకులు రుద్రాభిషేకం, రుద్ర హోమం ప్రత్యేక పూజలు చేశారు, పార్వతీ దేవిని కొలుస్తూ శివాలయం ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలోని అర్చకులు కుంకుమార్చన జరిపారు..ఉదయం,శివునికి అభిషేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో, బిల్వ పత్రాలతో ,ప్రత్యేకంగా అలశీకరించి, స్వామి



వారిని ఆరాధించారు. వేద మంత్రోచ్చారణ చేత ప్రత్యేక మంగళ హారతులతో స్వామి వారిని కొలిచారు.స్వామి వారిని భక్తులకు దర్శింప చేశారు.

## అన్నారం దర్గా టెండర్ స్థానికులకే ఇవ్వాలి

– అఖిలపక్ష నాయకులు ఎమ్మెల్యేకు వినతి

– సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

**పర్వతగిరి, జూన్ 01(సాక్ష్యం):**
పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ దర్గా టెండర్‌ను గ్రామస్తులకే అప్పగించాలని కోరుతూ అఖిలపక్ష నాయకులు సోమవారం ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజును కోరారు. సోమవారం వర్దన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ను అన్నారం షరీఫ్ దర్గా కు చెందిన గ్రామ సర్పంచ్ మహేందర్ ఆధ్వర్యంలో అఖిల పక్ష నాయకులు కలిసి దర్గా విషయాలు వివరించారు. ఇతర జిల్లాలకు చెందిన వ్యక్తులు టెండర్ దక్కించుకుని అధిక వసూళ్లతో భక్తులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, స్థానికులకు టెండర్ ఇస్తే అక్రమ వసూళ్లు అరికట్టడంతో పాటు భక్తుల సంఖ్య కూడా పెరుగుతుందని వివరించారు. దీనిపై ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు సానుకూలంగా స్పందిస్తూ వక్ఫ్



బోర్డు అధికారులతో చర్చించి స్థానికులకే టెండర్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేందర్‌తో ఇతర నాయకులు సారంగపాణి, రమేష్, సంతోష్ కుమార్, రాపోలు రవి, వినయ్, రాజబాబు, అఖిల్, మధు, తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాలలో 'రేస్' విజయభేరి

**కోదాడ జూన్ 01 (సాక్ష్యం)**
జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాల్లో 'రేస్ ఐఐటి అకాడమీ' విద్యార్థులు జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి విజయభేరి మోగించినట్లు చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి సోమవారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు ఎల్.శశిరేఖ--1196, కర్ణ కార్తికేయరాజ్--1539, ఎం.చరణ్ సాయి గౌడ్--3581, పి.చాముండేశ్వరి--3809, సిహెచ్ భాను శంకర్--4539, ఐ.కృష్ణ చరణ్--5961, ఎం.సంజయ్ సిద్ధార్థ--7224, డి.విజయ్ చరణ్--11107 ఆల్ ఇండియా ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. అధ్యాపకుల అత్యుత్తమ శిక్షణ, నిరంతర మాక్ టెస్టులు, విద్యార్థుల కృషి




కలిసివచ్చి ఈ విజయాన్ని సాధ్యంచేశాయని పేర్కొన్నారు.జేఈఈ మెయిన్స్ తరహాలోనే అడ్వాన్స్డ్‌లోనూ తమ విద్యార్థులు ప్రభంజనం సృష్టించడం గర్వకారణమని తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## రాష్ట్రంలో కొత్త చరిత్ర సృష్టిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం

ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

**కోదాడ జూన్ 01(సాక్ష్యం)**
పేద ప్రజలకు గౌరవప్రదమైన జీవనం అందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం రాష్ట్రంలో కొత్త చరిత్ర సృష్టిస్తోందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం గుడిబండ, అనంతగిరి , చిలుకూరు మండలం, గ్రామంలో





నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులతో కలిసి గృహాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాల కలలను కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేస్తోందన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించే వరకు ప్రభుత్వం వెనుకడుగు వేయదని స్పష్టం చేశారు.

సర్పంచ్ మందుల నాగయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మటి వరప్రసాద్ రెడ్డి, సీనియర్ నాయకుడు ఇర్ల నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ జయసింహారెడ్డి తదితరులు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, తహసిల్దార్ సంతోష్ కిరణ్, హౌ



సింగ్ ఏఈ కృష్ణమూర్తి, సీఎం శ్రీను, మాదాసి నాగరాజు, నర్సిరెడ్డి, వార్డు సభ్యుడు వంశి, కుక్కడపు సైదులు, సోమపంగు శ్రీను, గామయ్య, ఇస్సాకు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన దత్తాయిపల్లి సర్పంచ్

**తుర్కపల్లి సాక్ష్యం న్యూస్.**
తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామంలో సర్పంచ్ జె. కరుణాకర్ వడ్ల కొనుగులు కేంద్రానికి వెళ్లి రైతులతో హమాలితో మాట్లాడి వారి కష్టాలను తెలుసుకొని వడ్ల కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా



చూసు కుంటానని చెప్పటం జరిగింది. అనంతరం వారితో పాటు కలిసి హమాలీ పని చేయటం జరిగింది. రైతులకు ఎక్కడ ఏ ఇబ్బంది వచ్చినా వారిని ఆదు కుంటామని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని సర్పంచ్ కర్ణాకర్ చెప్పారు. ప్రతి రైతును ఆదుకునే విధంగా కృషి చేస్తామని అన్నారు. ధాన్యం సకాలంలో మిల్లులకు తరలించేందుకు గోదాములకు



తరలించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా వారి యొక్క ఇబ్బందులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తా

– ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**యాదగిరిగుట్ట సాక్ష్యం న్యూస్.**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇందిరమ్మ ఇళ్ల" కార్యక్రమంలో భాగంగా జూన్ 1వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా సామూహిక గృహప్రవేశాల కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి. పేద ప్రజలకు సొంత ఇంటి కలను సాకారం చేస్తూ ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట పట్టణంలోని ఆరో వార్డులో నిర్మించిన రెండు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలను లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు ఘనంగా ప్రారంభించారు. యాదగిరిగుట్ట మండలం ఆరో వార్డుకు చెందిన లబ్ధిదారులు రాహుల్ – మాలతి, సుధగాని సంధ్య – నాగేష్ కుటుంబాల ఇందిరమ్మ ఇళ్లలో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు ప్రత్యేక పూజలు నిర్వహించి గృహప్రవేశం చేయించారు. అనంతరం లబ్ధిదారులకు పట్టుబట్టలు అందజేసి, పాలు పొంగించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, పేద ప్రజలకు గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే లక్ష్యంతోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రాష్ట్ర ప్రభుత్వం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని అమలు



చేస్తోందని తెలిపారు. ప్రతి అర్హత కుటుంబానికి సొంత ఇల్లు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. పేద ప్రజలకు సొంతింటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో "ఇందిరమ్మ ఇళ్లు" పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పిస్తున్నామని తెలిపారు. ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి భద్రత, ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొంటూ, ప్రభుత్వం



ప్రజల సంక్షేమాన్ని ప్రధాన ధ్యేయంగా పెట్టుకుని పనిచేస్తోందన్నారు. లబ్ధిదారులు సంతోషంగా కొత్త ఇంటిలో జీవనం ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు.అలాగే నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, వార్డు ప్రజలు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంసీపీఐయు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా

– తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేత

**మిర్యాలగూడ డివిజన్ జూన్ 01 (సాక్ష్యం న్యూస్)**
నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో ఎం సి పి ఐ యు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మిర్యాలగూడ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ సామాన్య ప్రజలపై భారీ ఆర్థిక భారాన్ని మోపి చమురు కంపెనీలకు ప్రయోజనం చేకూర్చే పెట్రోల్ డీజిల్ సహజ వాయువు మరియు ఎరువుల ధరల పెంపును ఉపసంహరించుకోవాలని అన్నారు. నిరుద్యోగం మరియు ద్రవ్యోల్బణన్నీ నియంత్రించాలని నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి అందించాలని పేదవారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. అమెరికా ప్రతిపాదన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద నుండి వ్యవసాయ ఉత్పత్తుల పాడి ఉత్పత్తులు పండ్లు మరియు కూరగాయలను మినహాయించాలని కనీస మద్దతు ధర ఎం.ఎస్.పి కు చట్టబద్ధమైన హోదా కల్పించాలని మరియు డాక్టర్ స్వామినాథ న్ ఫార్ములా సీ 2 ప్లస్ శాతం ప్రకారం ప్రభుత్వమే కొనుగోలు చేసేలా హామీ ఇస్తూ పండ్లు మరియు కూరగాయలతో సహా అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మద్దతులను ప్రకటించాలన్నారు కనీసం మద్దతు ధర కంటే తక్కువ చేసే ఏ కొనుగోలు నైనా శిక్షార్హమైన నేరంగా పరిగణించాలన్నారు. వ్యవసాయ ఖర్చులు మరియు ధరల కమిషన్ సీఏ సీపీలను చట్టమైన సంస్థగా మార్చాలన్నారు కార్మికులకు రైతులు 60 ఏండ్లు నిండిన తర్వాత నెలకు 20,000 చొప్పున సామాజిక భద్రత కల్పించాలన్నారు రైతు మరియు వ్యవసాయ కార్మికుల మొత్త రుణాన్ని మాఫీ చేయాలి అన్నారు మహిళలు ఆదివాసీ మరియు అణగారిన వర్గాల పై జరుగుతున్న అత్యాచారాలు లైంగిక దాడులు మరియు హత్యలను అరికట్టి రాజకీయ అధికారంతో సంబంధం లేకుండా దోషులను శిక్షించి కాపాడాలన్నారు రాజ్యాంగ ప్రాథమిక హక్కులను పరిరక్షించి మరియు రాజకీయ లబ్ధి కోసం ఈ డి సి బి ఐ మరియు ఇతర సంస్థలను దుర్వినియోగం చేయడానికి అరికట్టాలన్నారు మీ పేపర్ లీకేజీ సీబీఎస్సీ మూల్యాంకన కుంభకోణాలపై సంబంధిత మంత్రి రాజీనామా చేసేలా ఆదేశించి దోషులను శిక్షించాలని గ్రామీణ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు వీ జి ఆర్ ఏ ఎం జి ని రద్దు చేసి దాని స్థానంలో హామీతో కూడిన మరియు





పెరిగిన వేతనాలతో కూడిన ప్రతిష్టమైన ఎన్జీ ఆర్ఈజీఏను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు ఉత్తర ప్రదేశ్ పారిశ్రామిక ప్రాంతాలలో ఆయన డిమాండ్ల కోసం నిరసన తెలిపిన కార్మికులను వేధించకుండా వారికి న్యాయం జరగాలని అన్నారు ఇరాన్ వెలుజుల అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమణ మరియు క్యూబా పై దాడి చేస్తామన్న బెదిరింపులను ఖండించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ యు జిల్లా నాయకులు భరత్ కిరణ్ ఆశీర్వాదం పుల్లయ్య రామకృష్ణ సైదులు శేఖర్ వెంకటయ్య యాదగిరి సైదులు ఇమ్మానుయేల్ మారయ్య పుల్లయ్య కోటేష్ ఐజాక్ జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో (129) ఫిర్యాదులు స్వీకరణ

ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**సాక్ష్యం న్యూస్ రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ జూన్ 01**
రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (129) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని





సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ప్రదర్శించరాదని అధికారులకు స్పష్టం చేశారు.ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు చెందిన (28) దరఖాస్తులు, ఇతర శాఖలకు చెందిన (101) దరఖాస్తులు, మొత్తం (129 ) దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జూన్ 2 నుండి జూన్ 12 వరకు నిర్వహించనున్న "పర్యావరణ పరిరక్షణ మరియు అటవీ అవగాహన వారోత్సవాలను" విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా జూన్ 2న జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా అన్ని శాఖల అధికారులు



సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమాల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది నిర్ణీత సమయానికి హాజరై తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని తెలిపారు. "ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ఒక సమర్థవంతమైన వేదిక. ప్రజల వినతులపై అధికారులు స్పందనాత్మకంగా వ్యవహరించి త్వరితగతిన పరిష్కారం చూపాలి. అదే విధంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం, పర్యావరణ పరిరక్షణ వారోత్సవాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలి" అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి (రెవెన్యూ), కిరణ్మయి (లోకల్ బాడీస్), వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## పంటపోలాల వ్యర్థాలను కాల్చితే చట్టరీత్య నేరం: ఏఓ వేణుగోపాల్

**ఏటూరునాగారం జూన్ 01, (సాక్ష్యం) :** రైతులు పంట వ్యర్థాలను కాల్చితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఏటూరునాగారం మండల వ్యవసాయ అధికారి సోమవారం ఓ ప్రకటనలో వేణుగోపాల్ తెలిపారు. వ్యవసాయ పనులు పూర్తి అయిన అనంతరం అక్కడక్కడ ఉన్న మొలకల వ్యర్థాలను కాల్చుతున్నట్టు వస్తున్న సమాచారంతో మండల వ్యవసాయ శాఖ అధికారి వేణుగోపాల్ చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు వరికోతలు, మిరప సాగు పూర్తయిన తర్వాత రైతులు పంట వ్యర్థాలను కాల్చుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, రైతులు ఎవరు పంట వ్యర్థాలను కాల్చవద్దని సూచించారు. ఇప్పటికే రైతులకు అవగాహన కల్పించామని తెలిపారు. వ్యవసాయ వ్యర్థాలను కాల్చితే భూసారం తగ్గుతుందని, వాయు కాలుష్యం ఏర్పడి భూమిలోని వానపాముఘలు, రైతుకు మేలుచేసే సూక్ష్మ జీవులు నశించి పంటకు కావాల్సిన పోషకాలు అందకుండా పోతుందని ప్రకటనలో పేర్కొన్నారు. అంతేకాకుండా రైతులు వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ వ్యర్థాలను కాల్చవద్దని సూచించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి వ్యవసాయ వ్యర్థాలు కాల్చితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.



# మలిదశ ఉద్యమకారుడు పిడమర్తి నాగరాజును ప్రభుత్వం ఆదుకోవాలి: మారం శ్రీనివాస్

మిర్యాలగూడ డివిజన్ జూన్ 01 (సాక్ష్యం న్యూస్): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలకు తెగించి పోరాడి, రెండు కాళ్లు, ఒక చేయి కోల్పోయిన మలిదశ ఉద్యమకారుడు పిడమర్తి నాగరాజు కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తెలంగాణ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు, బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్ డిమాండ్ చేశారు.



సోమవారం మిర్యాలగూడకు వచ్చిన సందర్భంగా పిడమర్తి నాగరాజు కుటుంబాన్ని పరామర్శించారు. మారం శ్రీనివాస్, బీసీ జేఏసీ కో-కన్వీనర్ చేగోండి మురళీ యాదవ్, మారం సుభాషిని శ్రీనివాస్ కలిసి పిడమర్తి నాగరాజును శాలువాతో సత్కరించి, మెమెంటో అందజేశారు. అలాగే పిడమర్తి నాగరాజు కుటుంబానికి మారం సుభాషిని శ్రీనివాస్ వ్యక్తిగతంగా కొంత ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మారం శ్రీనివాస్, చేగోండి మురళి యాదవ్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం నాగరాజుకు కొంత ఆర్థిక సాయం చేసింది. కానీ నేటి తెలంగాణ ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. తెలంగాణ కోసం అవయవాలు కోల్పోయి అవిటివాడైన పిడమర్తి నాగరాజు కుటుంబం నేడు దీనమైన పరిస్థితిలో ఉంది. వారి తండ్రి పిడమర్తి ధర్మయ్య పక్షవాతంతో బాధపడుతున్నారు. కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మానవతా దృక్పథంతో పిడమర్తి నాగరాజుకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలి. త్యాగం చేసిన ఉద్యమకారులను ఆదుకుంటేనే తెలంగాణ రాష్ట్రం సంతోషిస్తుం దని ప్రభుత్వం వెంటనే స్పందించాలని మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాం అని కోరారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

### కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

రాయపర్తి, జూన్ 01(): రాయపర్తి మండలం కొత్తూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గద్దె మాధవరావు తండ్రి ఇటీవల మృతి చెందాగా



పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు రాయపర్తి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,
గద్దె హనుమయ్య దశదిన కర్మ సందర్భంగా చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, కొత్తూరు గ్రామ సర్పంచ్ కందికట్ల స్వప్న సంతోష్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, మండల ముఖ్య నాయకులు రెంటాల గోవర్ధన్ రెడ్డి, మచ్చ రమేష్, చెవ్వు కాశీనాదం, కొత్తూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అప్పడి నరసింహారావు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కందికట్ల యాకయ్య,భూక్యా పరమేష్, నాయకుడు సోమ్లా నాయక్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొని నివాళులర్పించ్చినారు.

## బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ కు ఘన సన్మానం

రాయపర్తి, జూన్ 01(సాక్ష్యం): నాలుగు ఏళ్ళు హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహించి బదిలీ పై వెళ్తున్న సింగరపు ఏలీయా కు రాయపర్తి ఎస్సై ముత్యం







రాజేందర్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఘనంగా సన్మానం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై రాజేందర్ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో బదిలీలు కామన్ కానీ మంచి మనిషిని, మంచి వారిని పంపించడం కష్టంగా అనిపిస్తుందన్నారు. ఏలీయా సేవలు ఈ స్టేషన్ ఎప్పటికీ మరువదు. నాకు సహోద్యోగి కాదు, సొంత బ్రదర్ లాగా అన్ని విషయాలు చెప్పే వారని అన్నారు. ఆయన డ్యూటీలో చూపిన నిజాయితీ, ప్రజల పట్ల చూపిన కమిట్మెంట్ మరువలేనిదన్నారు. రాత్రనకా పగలనకా డ్యూటీ చేసిన ఆఫీసర్ను కోల్పోతున్నాం అని అన్నారు. హెడ్ కానిస్టేబుల్ సింగరపు ఏలీయా స్పందిస్తూ ఎస్సై సార్ ఇచ్చిన స్వేచ్ఛ, సిబ్బంది సహకారంతోనే నేను పనిచేయగలిగాను. ఈ మండల ప్రజలు నన్ను తమ ఇంటి మనిషిలా చూసుకున్నారు. బదిలీ ఉద్యోగ ధర్మం. ఎక్కడికి వెళ్లినా ఈ స్టేషన్ పేరు నిలబెడతాను అని భావోద్వేగా నికి గురయ్యారు. అనంతరం ఎస్సై ముత్యం రాజేందర్ ఏలీయా ను శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపికె అందజేశారు. కానిస్టేబుల్ తూల్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల గుట్టురట్టు.. దళారులపై పోలీసుల ఉక్కుపాదం

## రైతులను మోసం చేస్తే చట్టపరమైన చర్యలు: తొర్రూరు డిఎస్పీ కృష్ణ కిషోర్

తొర్రూరు డివిజన్, జూన్ 01(సాక్ష్యం): తొర్రూరు మండలం టీక్యతండాలో నకిలీ విత్తనాల



విక్రయం జరుగుతున్నట్లు విశ్వస నియ సమాచారం మేరకు తొర్రూరు పోలీసులు, సీసీఎస్ బృందం సంయుక్తంగా దాడులు నిర్వహించి నకిలీ విత్తనాల గుట్టును రట్టు చేశారు. ఈ సందర్భంగా స్వాధీనం చేసుకున్న విత్తనాలు, కేసు వివరాలను తొర్రూరు పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ కృష్ణ కిషోర్ వెల్లడించారు. సమావేశంలో సిఐ గణేష్, ఎస్సై మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. రైతు ఏడాది పొడవునా కష్టపడి పండించిన పంటకు సరైన ధర లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో, నకిలీ విత్తనాల వ్యాపారులు రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని మోసాలకు పాల్పడుతున్నారని అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పండించిన ధాన్యాన్ని ఐకేపీ కేంద్రాల్లో పోసి కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్న



రైతులు అనేక కష్టాలు ఎదుర్కొంటుండగా, మరోవైపు నకిలీ విత్తనాల మోసం రైతులను మరింత నష్టాల్లోకి నెడుతోందన్నారు. డిఎస్పీ మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ను దృష్టిలో పెట్టుకొని నకిలీ విత్తనాలు, ఎరువుల విక్రయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎలాంటి బిల్లులు లేకుండా, అనుమానాస్పదంగా విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగిన దుకాణాల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని, కొనుగోలు సమయంలో బిల్లు తీసుకోవాలని సూచించారు. పోలీసుల సకాల జోక్యంతో నకిలీ విత్తనాల విక్రయం వెలుగులోకి రావడం రైతుల్లో కొంత ఊరటనిచ్చింది. రైతుల శ్రమను దోచుకునే దళారులపై ఇలాంటి చర్యలు కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు. రైతు కష్టం వృథా కాకూడదనే ఉద్దేశంతో నకిలీ విత్తనాల విక్రయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాం. రైతులు అప్రమత్తంగా ఉండాలి. అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, డిఎస్పీ కృష్ణ కిషోర్ సూచించారు. 28 కేజీల నకిలీ పత్తి విత్తనా లను జాటోత్ వెంకన్న విక్రయిస్తుండగా అతని అల్లుడు బర్మావత్ సోమన్న సరఫరా చేసినట్లు గుర్తించామన్నారు. నకిలీ విత్తనాలు అమ్ముతూ అమాయక రైతులను మోసం చేస్తూ లాభాలు పొందుతున్న సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.
ఈ నకిలీ విత్తనాలను పట్టుకున్న సిఐ గణేష్, ఎస్సై మహేందర్ రెడ్డిని, సిసిఎస్ సిఐ, సిబ్బందిని డిఎస్పీ కృష్ణ కిషోర్ అభినందించారు.

# ఎన్డీఏ కూటమి వరుస విజయాలు సాధించాలి

**అందుకు ప్రతి కార్యకర్తా కృషి చేయాలి**

**తునిలో టీడీపీ కార్యకర్తలతో చంద్రబాబు**

**పేదలకు నేరుగా పెన్షన్ ఇస్తేనే ఆనందం**

**పేరికం లేని సమాజమే తన లక్ష్యం**

**తునిలో పెన్షన్లు పంపిణీలో సిఎం చంద్రబాబు**

కాకినాడ,జూన్1: ఎన్డీఏ కూటమి వరుస విజయాలు సాధించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. 'పార్టీయే సుప్రీం.. కార్యకర్తే నాయకుడు' అనే సిద్దాంతంతో ప్రతి ఒక్కరూ పార్టీ సైనికుడిగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 'సూపర్ సిక్స్' దిగడంతో ఆ దివ్యాంగ యువకుడు సంతోషంతో ఉప్పొంగిపోయాడు. యువకుడి తల్లిదండ్రులు ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడుతూ, 'మీరంటే మా కుమారుడికి ఎంతో అభిమానం' అని తెలిపారు. వెంటనే కాకినాడ జిల్లా కలెక్టర్ను పిలిచిన సీఎం.. ప్రభుత్వం తరఫున దివ్యాంగ యువకుడికి అన్ని సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు. అనంతరం ప్రజా వేదిక సమీపంలో వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను ముఖ్యమంత్రి సందర్శించారు. తూర్పు గోదావరి జిల్లాలో వ్యవసాయం, ఉద్యానవన శాఖల ద్వారా సాగుతున్న వివిధ పంటల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు మైక్రో న్యూట్రియెంట్స్తో పాటు ప్రకృతి సేద్యాన్ని పెంచేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు దిశా నిర్దేశర చేశారు. పేదవాడి ఇంటికెళ్లి పెన్షన్ ఇస్తే.. ఆ ఆనందమే వేరని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



పథకాల ప్రయోజనాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆదేశించారు. తునిలో టీడీపీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో చంద్రబాబు పార్టీ శ్రేణులకు కీలక దిశానిర్దేశర చేశారు. ప్రతి ఇంటిపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి ఉచిత విద్యుత్ అందించడం ద్వారా కరెంటు బిల్లుల భారాన్ని తగ్గిస్తామని సీఎం తెలిపారు. అలాగే రైతులకు ఉచిత వ్యవసాయ పంపుసెట్లు, యూనివర్సల్ హెల్త్ స్కీమ్ కింద రూ.2.5 లక్షల వరకు ఉచిత వైద్యం వంటి పథకాల ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు.
గ్రామ, క్లస్టర్ స్థాయి సమావేశాల్లో మహిళల భాగస్వామ్యాన్ని భారీగా పెంచాలని పేర్కొన్నారు. పార్టీని నమ్ముకుని పనిచేసే కార్యకర్తలను ఆర్థికంగా ఎదిగేలా చేయడం తమ నైతిక బాధ్యత అని చంద్రబాబు చెప్పారు. జూన్ 21న రాష్ట్రవ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, అనంతరం జూన్ 25 నుంచి నాయకులు, కార్యకర్తలు పర్యావరణ హితంగా సైకిళ్లపై ఇంటింటి ప్రచారం చేపట్టాలని సూచించారు. గత ఎన్నికల్లో సాధించిన 55.5 శాతం ఓట్ల కంటే మరింత ఎక్కువ ప్రజా మద్దతు సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మన డిక్షనరీలో ఓటమి అనే మాట ఉండకూడదని.. ప్రతి కార్యకర్త ఏకపక్షంగా గెలుపు సాధించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. తుని నియోజకవర్గం చామవరంలో పేదల సేవలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు ఓ దివ్యాంగ యువకుడిని ఆప్యాయంగా పలకరించారు. సీఎం స్వయంగా అతని దగ్గరకు వెళ్లి భుజంపై చేయి వేసి ఫోటో నాయుడు వ్యాఖ్యానించారు. అందుకే బటన్ నొక్కడానికి ఇష్టపడట్లేదని పేర్కొన్నారు. పేదరికం లేని సమాజం చూడాలనేది తమ ప్రభుత్వ కల అని ఉద్ఘాటించారు. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలో సీఎం సోమవారం పర్యటించారు. తుని నియోజకవర్గం, చామవరంలో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. పెన్షన్ల ద్వారా 62.34 లక్షల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్నామని స్పష్టం చేశారు. గతంలో ఒక నెల పెన్షన్ తీసుకోకపోతే రద్దుచేశారని తెలిపారు. ఒక్కో కుటుంబానికి 4 సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అసెంబ్లీలో మహిళలకు 33 శాతం సీట్లు ఇచ్చి రాజకీయంగా ఎదిగేలా చేస్తామని వ్యాఖ్యానించారు. రైతుల ఉత్పత్తులు ప్రపంచానికి ఎగుమతి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్యాస్ ధరలు పెరిగినా మహిళలకు ఉచిత సిలిండర్లు సరఫరా చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలవద్దని తాను, పవన్ కల్యాణ్ కలిశామని ప్రస్తావించారు. మూడు పార్టీలు కలిసి ఎన్నికలకు వెళ్లామని.. మూడు పార్టీలు కలిసింది ఈ జూన్లోనే అని చెప్పారు. జూన్ నెలకో ప్రత్యేకత ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. తుని తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని తెలిపారు. దుర్మార్గులతో యుద్ధం చేయాల్సి వస్తోందని అన్నారు. కత్తులు, కటారాలు తీసుకొచ్చినా ఫర్వాలేదు.. ఇక్కడ తాను ఉన్నానని తెలిపారు. రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. నంద్యాలలో మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని వైసీపీ నేతలే ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. ఆ నెపాన్ని టీడీపీపై నెట్టాలని చూశారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించిన సర్పంచ్ ఆరూరి నరేష్

మాడుగులపల్లి జూన్ 1 సాక్ష్యం; మాడుగులపల్లి మండల కేంద్ర గ్రామపంచాయతీలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.ప్రభుత్వ పథకం కింద మంజూరైన కర్ణం ఉదయ్, ఆరూరి శిరీష





ఇందిరమ్మ ఇండ్లను స్థానిక సర్పంచ్ ఆరూరి నరేష్ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఆరూరి నరేష్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని,గ్రామాల సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని నలగొండ శాసనసభ్యులు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి పుల్లెంల సైదులు, మండల యువ నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల వెంకన్న, కట్ట సిద్ధార్థ రెడ్డి, కంకణాల పింగల్ రెడ్డి, మంత్రాల వెంకట్ రెడ్డి, సుధీర్ జానకి రాములు శ్రీను యాదగిరి కుమార్ నరేష్ పెద్దలు, యువకులు,మహిళలు,పాల్గొన్నారు.

## విశాఖపట్నంలో ఎయిర్ ట్రంక్ క్యాంపస్ ఏర్పాటు

ముంబై,జూన్1: విశాఖపట్నంలో ఎయిర్ ట్రంక్ క్యాంపస్ ఏర్పాటు చేయాలని ఆ సంస్థ సీఈవో రాబిన్ ఖుదాను ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కోరారు. సోమవారం ముంబయిలో ఎయిర్ ట్రంక్ సీఈవోతో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు విశాఖపట్నం అన్ని విధాలా అనుకూలత కలిగి ఉందని ఆయనకు మంత్రి లోకేష్ వివరించారు. అలాగే డేటా సెంటర్ హబ్గా విశాఖపట్నం వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఏఐ, డేటా హైపర్ స్కేల్ హబ్గా విశాఖ నగరం ఆవిర్భవిస్తోందన్నారు. విశాఖపట్నంలో గూగుల్ ఏఐ హబ్, రిలయన్స్ ఏఐ డేటా సెంటర్, అదానీ కనెక్స్ తదితర ప్రధాన ప్రాజెక్టుల పనులు ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయని రాబిన్ ఖుదాకు మంత్రి లోకేష్ సోదాహరణగా వివరించారు. విశాఖపట్నం నగరంలో 6 గిగావాట్ల డేటా సెంటర్లను ఏర్పాటు చేయాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఎయిర్ ట్రంక్ సీఈవోకు లోకేష్ స్పష్టం చేశారు. మల్టీ – గిగావాట్ ఏఐ మౌలిక సదుపాయాలు, సంపూర్ణ ఎకో సిస్టమ్ అభివృద్ధిపై తాము దృష్టి సారించామన్నారు. ఎయిర్ ట్రంక్ ఫ్యూచర్ క్యాంపస్ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలని ఆ సంస్థ సీఈవో రాబిన్ ఖుదాకు మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. భారతదేశంలో మరే ఇతర ప్రాంతాల్లో లేని కనెక్టివిటీ, మౌలిక సదుపాయాలు తమ వద్ద అందుబాటులో ఉన్నాయని రాబిన్ ఖుదాకు లోకేష్ చెప్పారు. డేటా సెంటర్లకు అవసరమైన విద్యుత్ కోసం రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులు కూడా తమ వద్ద సిద్ధమవుతున్నాయని చెప్పారు. ప్రఖ్యాత హైపర్ స్కేల్ డేటా సంస్థ ఎయిర్ ట్రంక్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో డేటా సెంటర్లను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది అక్టోబర్లో మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియాలో పర్యటించారు.

# మేలో రికార్డు స్థాయిలో తిరుమలకు భక్తులు

తిరుమల,జూన్1: తిరుమలలో మే నెలలో రికార్డు స్థాయిలో భక్తులు కలియుగదైవం శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ యేడాది ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు దర్శనం కోసం తిరుమలకు వచ్చారు. మే మాసంలో రికార్డు స్థాయిలో తిరుమల శ్రీవారిని భక్తులు దర్శించుకున్నారు. వేసవి సెలవులు కావడం, విద్యాసంస్థలకు విరామం రావడంతో దేశవిదేశాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి వేంకటేశ్వరస్వామిని దర్శించు కున్నారు. టీటీడీ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, ఈ ఏడాది మే నెలలో తిరుమలలో రికార్డు స్థాయి దర్శనాలు, కానుకలు, తలనీలాలను భక్తులు సమర్పించారు. మే మాసంలో తిరుమల శ్రీవారిని 25,46,168 మంది భక్తులు దర్శించుకున్నారు. సాధారణ రోజులతో పోలిస్తే వేసవిలో తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఈ ఏడాది మే నెలలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ, స్వామివారిపై ఉన్న భక్తి శ్రద్ధలతో భక్తులు భారీగా తిరుమలకు తరలి వచ్చారు. భక్తుల రద్దీకి అనుగుణంగా టీటీడీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. సర్వదర్శనం భక్తులకు గంటల తరబడి వేచి ఉండే పని లేకుండా కంపార్ట్మెంట్లలో నిరంతరం తాగునీరు, పాలు, అన్నప్రసాదాల పంపిణీని నిరంతరాయంగా కొనసాగించారు. శ్రీవారిపై భక్తులు తమకున్న అపారమైన భక్తిని కానుకల రూపంలో చాటుకున్నారు. మే నెలలో స్వామివారికి రూ.120.28 కోట్ల ఆదాయం లభించింది. తిరుమల చరిత్రలో ఒకే నెలలో ఈ స్థాయి ఆదాయం రావడం భక్తుల అచంచల విశ్వాసానికి నిదర్శనంగా నిలుస్తోంది. నగదు రూపంలోనే కాకుండా భక్తులు పెద్దఎత్తున బంగారం, వెండి ఆభరణాలను కూడా హుండీలో సమర్పించారు. స్వామివారికి భక్తులు తలనీలాలు సమర్పించారు. మే నెలలో 12,29773 మంది భక్తులు తలనీలాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రతిరోజు వేలాది మంది భక్తులు.. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. స్వామి వారి దర్శనానికి ముందుగా భక్తులు తలనీలాలు సమర్పిస్తారు. ఈ ఏడాది తలనీలాలను భక్తులు రికార్డు స్థాయిలో సమర్పించారు. మే మాసంలో 12,43,063 మంది భక్తులు స్వామి వారికి తలనీలాలు ఇచ్చారు. మే 1 నుంచి మే 27వ తేదీ వరకు శ్రీవారికి మొక్కుల రూపంలో భక్తులు తననీలాలు సమర్పించుకున్నారు. ఈ మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వెల్లడించింది. గతంలో ఉన్న రికార్డులను ఇది అధిగమించిందని తెలిపింది. 2024 మే నెలలో 10.65 లక్షల మంది, 2025, మే మాసంలో 10.18 లక్షల మంది భక్తులు స్వామి వారికి తలనీలాలు సమర్పించారని గణాంకాలతో సహా టీటీడీ వివరించింది. మే 18 నుంచి 23వ తేదీ వరకు ప్రతి రోజు 50 వేల మంది భక్తులు తలనీలాలు ఇచ్చారని చెప్పింది. అయితే మే 23వ తేదీ ఒక్క రోజే.. 57,580 మంది భక్తులు తమ మొక్కుల కింద తలనీలాలు ఇచ్చారని పేర్కొంది.



# కప్పు కొట్టినా నో సెలబ్రేషన్స్..

ఐపీఎల్ 2026 విజేతగా నిలిచినప్పటికీ, ఆర్సీబీ ఈసారి బెంగళూరులో ఎలాంటి విజయోత్సవ ర్యాలీ నిర్వహించకూడదని నిర్ణయించినట్లు సమాచారం. గత సీజన్ ర్యాలీలో చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది చనిపోయిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే బెంగళూరు పోలీసులు.. అభిమానుల సెలబ్రేషన్స్‌పై ఆంక్షలు విధించారు. దానికి తోడు విదేశీ ఆటగాళ్లు వారి వారి దేశాలకు వెళ్లాల్సి ఉండటం, భారత్–అఫ్గానిస్థాన్ టెస్ట్ ప్రారంభం కానుండటం కూడా విజయోత్సవ ర్యాలీ చేయకపోవడానికి కారణమయ్యాయి!డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఐపీఎల్ 2026 బరిలోకి దిగిన ఆర్సీబీ.. వరుసగా రెండో ఐపీఎల్ టైటిల్ సాధించింది. ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ క్రికెట్ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన ఫైనల్ పేరులో గెలిచి విజేతగా నిలిచింది. అయితే గత సీజన్ విజయం తర్వాత ఆర్సీబీ బెంగళూరులో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీ విషాదంగా మారింది. లక్షలాది మంది అభిమానులు చిన్నస్వామి స్టేడియానికి పోటెత్తడంతో తొక్కిసలాట జరిగింది. దీంతో 11 మంది అభిమానులు ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో ఈసారి ఎలాంటి విజయోత్సవ ర్యాలీ నిర్వహించకూడదని ఆర్సీబీ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పరిస్థితుల్లో బెంగళూరులో విజయోత్సవ ర్యాలీ, సెలబ్రేషన్స్ నిర్వహించే ఉద్దేశం ఆర్సీబీకి లేదని సమాచారం. "గత ఏడాది జరిగిన పరిణామాల దృష్ట్యా బెంగళూరులో ప్రస్తుతం కొన్ని మార్గదర్శకాలు అమలులో ఉన్నాయి. మనమంతా వాటికి కట్టుబడి ఉండాల్సి ఉంటుంది. అందుకే ఈసారి ఎలాంటి విజయోత్సవ కార్యక్రమాలు, సంబురాలు నిర్వహించడం లేదు" అని ఆర్సీబీ వర్గాలు చెప్పినట్లు వార్తా కథనాలు పేర్కొంటున్నాయి. మరోవైపు ఆర్సీబీ ఐపీఎల్ 2026 టైటిల్ గెలిచిన నేపథ్యంలో బెంగళూరు పోలీసులు కీలక సూచనలు జారీ చేశారు. అభిమానులు బెంగళూరులో రోడ్ల మీద గుమిగూడకూడదని, సంబరాల్లో భాగంగా బాణసంచా కాల్చకూడదని, జనజీవనానికి ఏ విధమైన ఆటంకమూ కలిగించరాదని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించకూడదని, బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు నిర్వహించుకోవడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఎవరైనా సంబరాలు నిర్వహించుకోవాలనుకుంటే.. ఇళ్లలోనే చేసుకోవాలని సూచించారు. మరోవైపు విజయోత్సవాల్లో పాల్గొనేందుకు అంతర్జాతీయ ఆటగాళ్లు ఉండటం కూడా కష్టమే. ఎందుకంటే త్వరలో జోష్ హేజిల్ వుడ్, టిమ్ డేవిడ్, జాకబ్ డఫీ, రొమారియో షెఫర్డ్ తదితర అంతర్జాతీయ ఆటగాళ్లు తమ తమ జాతీయ జట్టులో చేరాల్సి ఉంది. దానికి తోడు ఈ వారంలోనే భారత్, అఫ్గానిస్థాన్ టెస్ట్ మ్యాచ్ కూడా జరగనుంది.

# సీనియర్, స్టార్ ఆటగాళ్లకు కోలుకోలేని దెబ్బ

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సరికొత్త చరిత్ర సృష్టిస్తూ రెండోసారి ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడటంతో ఐపీఎల్ 2026 సీజన్ ఎంతో గ్రాండ్‌గా ముగిసింది. ఈ సీజన్ అభిమానులకు కావాల్సినంత వినోదాన్ని, అద్భుతమైన రికార్డులను అందించింది. అయితే ఐపీఎల్ అంటేనే కఠినమైన పోటీకి కేరాఫ్ అడ్రస్. ఇక్కడ ఫామ్‌లో ఉంటేనే ఆటగాళ్లకు విలువ, లేదంటే ఎంతటి స్టార్ క్రికెటర్ అయినా బెంచ్‌కే పరిమితం కావాల్సి వస్తుంది. తాజాగా ముగిసిన సీజన్ కొంతమంది సీనియర్, స్టార్ ఆటగాళ్లకు కోలుకోలేని దెబ్బ తీసింది. పేలవమైన ఫామ్, వయసు పైబడటం,



గాయాల బారిన పడటం వంటి కారణాల వల్ల ఐదుగురు ప్రముఖ క్రికెటర్లు తమ కెరీర్‌లో చివరి ఐపీఎల్ మ్యాచ్ ఆడేసినట్లు తెలుస్తోంది. టీమిండియా మాజీ బ్యాటర్ కరుణ్ నాయర్ ఐపీఎల్ 2026 సీజన్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్నాడు. గత సీజన్లో 8 ఇన్నింగ్స్‌లలో 198 పరుగులు చేసి ఫరవాలేదనిపించడంతో, ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం ఇతడిని రూ.50 లక్షల బేస్ ప్రైస్‌కు కొనుగోలు చేసింది. మిడిలార్డర్‌లో తన అనుభవంతో జట్టును ఆదుకుంటాడని భావిస్తే, ఈ 34 ఏళ్ల బ్యాటర్ ఘోరంగా విఫలమయ్యాడు. ఈ సీజన్‌లో వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేక కేవలం రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి 18 పరుగులు మాత్రమే చేశాడు. బ్యాటింగ్‌లోనే కాకుండా ఫీల్డింగ్‌లోనూ కరుణ్ నాయర్ పేలవ ప్రదర్శన విమర్శలకు దారితీసింది. వచ్చే ఏడాది నాటికి ఇతడికి 35 ఏళ్లు వస్తాయి. నేటి తరం టీ20 క్రికెట్‌కు కావాల్సిన మెరుపు వేగం, అగ్రెసివ్ బ్యాటింగ్ ఇతడిలో లోపించాయి. రాబోయే వేలంలో ఢిల్లీ యువ ఆటగాళ్ల వైపు మొగ్గు చూపనుండటంతో, చెన్నై సూపర్ కింగ్స్ తో ఆడిన మ్యాచ్‌నే కరుణ్ నాయర్ కెరీర్‌లో చివరి ఐపీఎల్ మ్యాచ్‌గా భావించవచ్చు. తమిళనాడుకు చెందిన లెఫ్ట్ ఆర్మ్ పేసర్, మన యార్కర్ కింగ్ టి.నటరాజన్ ఐపీఎల్‌లో మోస్ట్ రిలయబుల్ బౌలర్‌గా పేరు తెచ్చుకున్నాడు. అందుకే ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ఈ సీజన్ వేలంలో ఏకంగా రూ. 10.25 కోట్ల భారీ మొత్తాన్ని వెచ్చించి నటరాజన్‌ను సొంతం చేసుకుంది. భారీ ధర పలకడంతో ఇతనిపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. సీజన్ ఆరంభంలో కొద్దిగా మెరిసినా, ఆ తర్వాత నటరాజన్ బౌలింగ్ పూర్తిగా గాడి తప్పింది. టోర్నమెంట్ ముగిసేసరికి 10 ఇన్నింగ్స్‌లలో కేవలం 5 వికెట్లు మాత్రమే తీసి, ఏకంగా 11.18 లీస్ట్ ఎకానమీ రేటుతో పరుగులు సమర్పించుకున్నాడు. మరీ ముఖ్యంగా వరుసగా 6 మ్యాచ్‌ల్లో ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. దీంతో ఢిల్లీ మేనేజ్‌మెంట్ ఇతడిని ప్లేయింగ్ ఎలెవన్ నుంచి కూడా తప్పించాల్సి వచ్చింది. వచ్చే ఏడాదికి నటరాజన్‌కు 36 ఏళ్లు వస్తాయి, పైగా కెరీర్ అంతా గాయాల సమస్యలు వేధిస్తూనే ఉన్నాయి.సౌతాఫ్రికా స్పీడ్ గన్ అన్రిచ్ నోర్జేను లక్నో సూపర్ జాయింట్స్ ఫ్రాంచైజీ రూ.2 కోట్లకు దక్కించుకుంది. గంటకు 150 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేసే సామర్థ్యం ఉన్నప్పటికీ, నోర్జే కెరీర్‌ను గాయాలు వెంటాడుతూనే ఉన్నాయి. ఈ ఐపీఎల్ 2026 సీజన్లో లక్నో తరపున కేవలం ఒకే ఒక్క మ్యాచ్ ఆడిన నోర్జే, వికెట్ ఏమీ తీయకుండానే టోర్నమెంట్ మధ్యలో గాయపడి స్వదేశానికి తిరిగి వెళ్లిపోయాడు. దీంతో లక్నో జట్టుకు ఇతని వల్ల ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది. గత ఐపీఎల్ సీజన్లో కోల్‌కతా నైట్ రైడర్స్ కు ఆడినప్పుడు కూడా కేవలం రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడి భారీగా పరుగులు ఇచ్చాడు. ఫ్రాంచైజీ క్రికెట్‌లో విదేశీ ఆటగాళ్లు సీజన్ అంతా అందుబాటులో ఉండటం చాలా ముఖ్యం. నోర్జే పదే పదే గాయాల బారిన పడుతుండటంతో టీమ్‌లు ఇతనిపై పెట్టుబడి పెట్టడానికి భయపడుతున్నాయి. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన విదేశీ ఫాస్ట్ బౌలర్లలో న్యూజిలాండ్ స్టార్ ట్రెంట్ బౌల్ట్ ఒకడు. కొత్త బంతితో పవర్‌ప్లేలో వికెట్లు తీయడంలో ఇతను దిట్ట. అందుకే ముంబై ఇండియన్స్ (వీ×) ఈ సీజన్ వేలంలో ఏకంగా రూ. 12.50 కోట్ల భారీ ధరకు బౌల్ట్‌ను తిరిగి కొనుగోలు చేసింది. కానీ, ఈ సీనియర్ లెఫ్ట్ ఆర్మ్ పేసర్‌కు ఈ సీజన్ అస్సలు కలిసిరాలేదు. 5 మ్యాచ్‌లు ఆడిన బౌల్ట్ కేవలం 2 వికెట్లు మాత్రమే తీసి తన పాత లయను అందుకోవడానికి తీవ్రంగా శ్రమించాడు. దీంతో ముంబై ఇండియన్స్ వ్యూహాత్మక మార్పులు చేసి బౌల్ట్‌ను పక్కన పెట్టింది. ఇతని స్థానంలో కార్బిన్ బాష్ లాంటి యువ ఆటగాళ్లకు అవకాశాలు ఇచ్చింది. ప్రస్తుతం 36 ఏళ్ల వయసున్న బౌల్ట్ తన ప్రొఫెషనల్ కెరీర్ ముగింపు దశకు చేరుకున్నాడు. ముంబై ఇండియన్స్ మెగా వేలానికి ముందు ఇతడిని విడుదల చేయడం ఖాయం, మిగతా జట్లు కూడా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని యువ పేసర్లనే కోరుకుంటాయి కాబట్టి బౌల్ట్ ఐపీఎల్ ప్రయాణం ముగిసినట్లే. ఐపీఎల్‌లో పర్పుల్ క్యాప్ గెలిచి, డెత్ ఓవర్ల స్పెషలిస్ట్‌గా పేరొందిన హర్షల్ పటేల్ కెరీర్ ఒక్కసారిగా తలకిందులైంది. గత ఐపీఎల్ 2025 సీజన్‌లో 13 ఇన్నింగ్స్‌లలో 16 వికెట్లు తీసి మంచి ఫామ్‌లో ఉండటంతో, సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ ఈ సీజన్ కోసం అతడిని రూ.8 కోట్ల భారీ మొత్తానికి రిటైన్ చేసుకుంది.

## రెండు అవార్డులు మరో స్టార్ ప్లేయర్‌కు దక్కాల్సింది

ఐపీఎల్ 2026 సీజన్ ఆర్సీబీ గ్రాండ్ విక్టరీతో ముగిసిన సంగతి తెలిసిందే. ఫైనల్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌ను ఓడించి ఆర్‌సీబీ వరుసగా రెండోసారి ఛాంపియన్‌గా నిలిచింది. ఈ మ్యాచ్‌లో అద్భుతంగా ఆడిన విరాట్ కోహ్లీకి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కగా, సీజన్ అంతా రన్స్ వరద పారించిన వైభవ్ సూర్యవంశీకి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు లభించింది. అయితే టీమిండియా మాజీ దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ మాత్రం ఈ అవార్డులపై ఒక షాకింగ్ కామెంట్ చేశాడు. కోహ్లీ లేదా వైభవ్‌లకు కాకుండా.. ఈ రెండు అవార్డులు మరో స్టార్ ప్లేయర్‌కు దక్కాల్సిందంటూ అశ్విన్ తన మనసులోని మాటను బయటపెట్టాడు. ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఆర్‌సీబీ.. గుజరాత్ టైటాన్స్‌ను కేవలం 155 పరుగులకే కట్టడి చేసింది. ఈ లక్ష్యాన్ని ఛేధించే క్రమంలో విరాట్ కోహ్లీ అల్టిమేట్ ఇన్నింగ్స్ ఆడాడు. కాల్లో తీవ్రమైన నెప్పి ఉన్నప్పటికీ, ఫిజియోలు రెండు సార్లు వచ్చి చెక్ చేసినా కోహ్లీ మైదానం వీడలేదు. ఆ నొప్పితోనే కేవలం 25 బంతుల్లోనే ఐపీఎల్ చరిత్రలో తన ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ బాదాడు. ఓవరాల్‌గా 42 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 75



పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచి ఆర్‌సీబీని గెలిపించాడు. అందుకే అతనికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. ఈ గెలుపుతో ముంబై, చెన్నై తర్వాత వరుసగా రెండుసార్లు ఐపీఎల్ కప్ కొట్టిన మూడో టీమ్‌గా ఆర్‌సీబీ రికార్డు సృష్టించింది. ఇక రాజస్థాన్ రాయల్స్ యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ ఈ సీజన్ మొత్తంలో క్లాస్ బ్యాటింగ్‌తో గడగడలాడించాడు. 16 మ్యాచ్‌లలో 48.50 యావరేజ్, ఏకంగా 237.30 భారీ స్ట్రైక్ రేట్‌తో 776 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్‌ను సొంతం చేసుకున్నాడు. ఈ సీజన్‌లో ఇవే అత్యధిక పరుగులు కావడంతో అతడిని ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు వరించింది. అయితే రవిచంద్రన్ అశ్విన్ అభిప్రాయం ప్రకారం.. ఈ రెండు అవార్డులకు ఫాస్ట్ బౌలర్ భువనేశ్వర్ కుమార్ మాత్రమే నూటికి నూరు శాతం అర్హుడు. ఫైనల్ ముగిసిన తర్వాత అశ్విన్ తన యూట్యూబ్ ఛానల్‌లో మాట్లాడుతూ.. "భువనేశ్వర్ కుమార్ ఈ టోర్నమెంట్ అంతటా అత్యంత అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. నా లెక్క ప్రకారం.. ఫైనల్ మ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, అలాగే ఈ సీజన్ మొత్తానికి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డులు భువీకే ఇవ్వాల్సింది" అని సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఫైనల్ మ్యాచ్‌లో కూడా భువనేశ్వర్ కుమార్ తన 4 ఓవర్లలో కేవలం 29 రన్స్ ఇచ్చి 2 కీలక వికెట్లు పడగొట్టాడు. భీకర ఫామ్‌లో ఉన్న సాయి సుదర్శన్‌తో పాటు చివర్లో జేసన్ హోల్డర్‌ను అవుట్ చేసి గుజరాత్ భారీ స్కోరు చేయకుండా అడ్డుకున్నాడు. ఈ సీజన్ మొత్తంలో 16 మ్యాచులు ఆడిన భువీ ఏకంగా 28 వికెట్లు తీశాడు. ఎన్నో మ్యాచుల్లో ఆర్‌సీబీ కష్టాల్లో ఉన్నప్పుడు తన బౌలింగ్‌తో గట్టెక్కించాడు. కేవలం ఒక్క వికెట్ తేడాతో అతను పర్పుల్ క్యాప్ మిస్ అయ్యాడు (గుజరాత్ పేసర్ కగిసో రబడా 29 వికెట్లతో టాప్‌లో ఉన్నాడు). ఐపీఎల్ చరిత్రలో ఇప్పటికే రెండు సార్లు పర్పుల్ క్యాప్ గెలిచిన రికార్డు భువీ సొంతం. టోర్నీ అంతా భువీ పడ్డ కష్టానికి తగిన గుర్తింపు రాలేదనేది అశ్విన్ ఫీలింగ్.



# అవార్డులన్నీ వైభవ్ సూర్యవంశీకే..

అవార్డులన్నీ వైభవ్ సూర్యవంశీకే.. యూనివర్శల్ బేబీ బాస్‌గా పేరొందిన వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ 2026లో పెను విధ్వంసం సృష్టించాడు. 2025లో ఐపీఎల్ ఎంట్రీ ఇచ్చిన వైభవ్ సూర్యవంశీ 35 బంతుల్లోనే సెంచరీ బాది ఐపీఎల్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసి ఇండియన్‌గా నిలిచాడు. ఈ ఏడాది కూడా సిక్సర్ల మోత మోగించి రికార్డులన్నీ బద్దలుకొట్టాడు. ఇప్పుడు ఏకంగా ఐపీఎల్ 2026 బ్యాటింగ్ అవార్డులన్నీ సొంతం చేసుకున్నాడు.ఈ ఏడాది ఐపీఎల్‌లో వైభవ్ సూర్యవంశీ 16 మ్యాచ్‌లు ఆడి 776 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ సొంతం చేసుకున్నాడు. ఈ సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్‌గా రికార్డు సృష్టించాడు. ఒక సెంచరీతో పాటు ప్లే ఆఫ్స్‌లో 97, 96 పరుగులతో అద్భుతంగా రాణించాడు. క్వాలిఫయర్ 2లో గుజరాత్‌పై ఆడిన ఇన్నింగ్స్‌కి లెజెండ్రీ క్రికెటర్లంతా ఫిదా అయ్యారు. 15 ఏళ్ల వయస్సులోనే ఇంత బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఎలా ఆడాడంటూ ఆశ్చర్యపోయారు. 63 ఫోర్లతో పాటు 72 సిక్సర్లు బాది క్రిస్ గేల్ రికార్డును ఊదేశాడు. ఐపీఎల్ 2026 మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్‌తో పాటు అన్ని బ్యాటింగ్ అవార్డులన్నీ వైభవ్‌కే దక్కాయి. ఒక్క మోస్ట్ ఫోర్స్ మినహా మిగతా అన్నీ కూడా వైభవ్ ఖాతాలోనే చేరాయి. అత్యధిక ఫోర్ల లిస్ట్‌లో మాత్రం గుజరాత్ టైటాన్స్ ఓపెనర్ సాయి సుదర్శన్ ఫస్ట్ ప్లేస్‌లో నిల్చొని అవార్డు అందుకున్నాడు. వైభవ్ సూర్యవంశీ సొంతం చేసుకున్న అవార్డుల జాబితా ఇదే. 436.5 పాయింట్స్‌తో మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ ఆఫ్ ది సీజన్ అవార్డు సొంతం చేసుకున్నాడు. 776 పరుగులతో ఆరెంజ్ క్యాప్ అందుకున్నాడు. భవిష్యత్తులో కూడా ఎవ్వరూ సాహసించలేని విధంగా 72 సిక్సర్లతో సూపర్ సిక్సెస్ ఆఫ్ ది సీజన్‌గా నిలిచాడు. 237.31 స్ట్రయిక్ రేట్‌తో సూపర్ స్ట్రయికర్ ఆఫ్ ది సీజన్‌గా నిలిచాడు. అదేవిధంగా చివరిదైన ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది సీజన్ అవార్డు కూడా వైభవ్ సూర్యవంశీకే దక్కడం విశేషం. బ్యాటింగ్ విభాగంలో ఒక్క ఫోర్స్ మినహా మిగతా అన్నీ వైభవ్ సూర్యవంశీనే సొంతం చేసుకున్నాడు. ఇక బౌలింగ్ విభాగంలో పర్పుల్ క్యాప్‌ను 29 వికెట్లతో కగిసో రబడా సొంతం చేసుకున్నాడు. ఎక్కువ డాట్ బాల్స్ వేసిన బౌలర్‌గా మొహమ్మద్ సిరాజ్ (172) నిలిచాడు. ఫెయిర్ ప్లే అవార్డును పంజాబ్ కింగ్స్ సొంతం చేసుకుంది. క్యాచ్ ఆఫ్ ది సీజన్ అవార్డును కోల్‌కతా నైట్ రైడర్స్ ప్లేయర్ మనీష్ పాండే సొంతం చేసుకున్నాడు.

# జూన్ 6 నుంచే నాన్‌స్టాప్ క్రికెట్ ధమాకా..

క్రికెట్ ప్రేమికులను రెండు నెలల పాటు ఉర్రూతలూగించిన ఐపీఎల్ 2026 సీజన్ ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌ను ఓడించి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ) వరుసగా రెండోసారి ట్రోఫీని కైవసం చేసుకుంది. ఈ లీగ్‌లో కింగ్ విరాట్ కోహ్లీ అజేయంగా 75 పరుగులు చేసి ఆర్‌సీబీని గెలిపించి తన సత్తా చాటాడు. అయితే ఐపీఎల్ వినోదం ముగియడంతో ఇక ఫ్యాన్స్ అందరి కళ్ళు అంతర్జాతీయ క్రికెట్‌పై పడ్డాయి. గత మార్చి నెలలో టీ20 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత టీమ్ ఇండియా ఆటగాళ్లు ఐపీఎల్‌లో బిజీగా ఉండటం వల్ల ఎలాంటి అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడలేదు. కానీ ఇప్పుడు ఐపీఎల్ ముగియడంతో వారం తిరక్కుండానే జూన్ 6 నుంచి భారత జట్టు మళ్లీ రంగంలోకి దిగుతోంది. ఐపీఎల్ ముగిసిన వెంటనే ఏమాత్రం గ్యాప్ లేకుండా శుభ్‌మన్ గిల్ వంటి స్టార్ ప్లేయర్లతో కూడిన టీమిండియా జూన్ 6 నుంచి మైదానంలోకి అడుగుపెట్టబోతోంది. దీనికి న్యూ చండీగఢ్ వేదిక కానుంది. జూన్ 6 నుంచి జూన్ 10 వరకు భారత్, అఫ్గానిస్తాన్ జట్ల మధ్య ఒకే ఒక్క చారిత్రాత్మక టెస్ట్ మ్యాచ్ జరగనుంది. ఈ టెస్ట్ మ్యాచ్ ముగిసిన వెంటనే జూన్ 13 నుంచి జూన్ 20 వరకు ఈ రెండు జట్ల మధ్య 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరగబోతోంది. ఈ సిరీస్‌తో భారత్ లాంగ్ ఇంటర్నేషనల్ సీజన్‌కు శ్రీకారం చుట్టనుంది. అఫ్గానిస్తాన్ సిరీస్ పూర్తి కాగానే టీమ్ ఇండియా విదేశీ పర్యటనలకు బయలుదేరుతుంది. జూన్ 26 నుంచి జూన్ 29 వరకు ఐర్లాండ్ పర్యటనలో భాగంగా భారత్ 2 టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. ఆ వెంటనే జూలై నెలలో ఇంగ్లాండ్‌తో భారీ సిరీస్ షెడ్యూల్ అయింది. జూలై 1 నుంచి జూలై 11



వరకు ఇంగ్లాండ్ గడ్డపై 5 మ్యాచ్‌ల భారీ టీ20 సిరీస్, ఆ తర్వాత జూలై 14 నుంచి జూలై 19 వరకు 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరగనున్నాయి. ఈ ఇంగ్లాండ్ పర్యటన భారత జట్టుకు అత్యంత ప్రతిష్టాత్మకం కానుంది. ఇంగ్లాండ్ టూర్ ముగిసిన వెంటనే జూలై 23 నుంచి జూలై 26 వరకు జింబాబ్వే దేశంలో భారత్ 3 టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. ఇక ఆగస్టు నెలలో టీమిండియా పొరుగు దేశమైన శ్రీలంకలో పర్యటించాల్సి ఉంది. లంకతో భారత్ 2 టెస్ట్ మ్యాచ్‌లు, అలాగే 3 టీ20 మ్యాచ్‌లు ఆడుతుంది. అయితే ఈ శ్రీలంక పర్యటనకు సంబంధించిన ఖచ్చితమైన తేదీలను త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు.

## ట్రోఫీని అభిమానులకు అంకితం

### ఆర్సీబీ కెప్టెన్ పటీదార్ కీలక వ్యాఖ్యలు

ఐపీఎల్ 2026 ఫైనల్‌లో గుజరాత్ టైటాన్స్‌ను ఓడించి ఆర్సీబీ వరుసగా రెండో టైటిల్ సాధించింది. అయితే మ్యాచ్ తర్వాత ఆర్సీబీ కెప్టెన్ పటీదార్ కీలక వ్యాఖ్యలు చేశాడు. వరుసగా రెండోసారి ఐపీఎల్ టైటిల్ గెలవడం మాటల్లో చెప్పలేనంత సంతోషంగా ఉందని అన్నాడు. అలాగే తాము ఎక్కడికి వెళ్లినా అండగా నిలిచిన అభిమానులకు ఈ ట్రోఫీని వారికే అంకితం చేస్తున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించాడు. ఈ సాలా కప్ నమ్‌దు అని నినాదం చేశాడు. ఐపీఎల్ 2026లో విజేతగా నిలిచి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు రెండో ఐపీఎల్ టైటిల్ దక్కించుకుంది. ఆదివారం గుజరాత్ టైటాన్స్‌తో అహ్మదాబాద్‌లో జరిగిన ఫైనల్‌లో గెలిచి ఈ ఫీట్ సాధించింది. రజత్ పటీదార్ సారథ్యంలోనే ఆర్సీబీ ఈ టైటిల్స్ సాధించడం గమనార్హం. గతంలో విరాట్ కోహ్లీ, డేనియల్ విటోరీ, అనిల్ కుంబ్లే, ఫాఫ్ డుప్లెసిస్, రాహుల్ ద్రావిడ్ లాంటి స్టార్‌లకు సైతం సాధ్యం కాని టైటిల్‌ను పటీదార్ అందించాడు. ఇక ఐపీఎల్ 2026 ఫైనల్ తర్వాత మాట్లాడిన ఆర్సీబీ కెప్టెన్ కీలక కామెంట్స్ చేశాడు. ఈ సీజన్‌లో తమ ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నాడు."వరుసగా రెండో ఐపీఎల్ టైటిల్‌ను సొంతం చేసుకోవడం సంతోషంగా ఉంది. ఫైనల్ కోసం ఇక్కడికి (అహ్మదాబాద్) వచ్చాక గతేడాది జ్ఞాపకాలు గుర్తుకొచ్చాయి. అప్పుడు ఎలా ఆడామో.. ఇప్పుడు కూడా అదే దూకుడు ప్రదర్శించాం. ఈ విజయంపై ఏం మాట్లాడాలో కూడా నాకు అర్థం కావడం లేదు. టాస్ గెలిస్తే ఏం



చేయాలనే దానిపై ముందు నుంచి క్లారిటీతో ఉన్నాం. మా ప్లాన్ ప్రకారమే నిర్ణయాలు తీసుకున్నాం. ఇక్కడ ఛేజింగ్ ఈజీగా ఉంటుందని భావించి, టాస్ నెగ్గాక బౌలింగ్ ఎంచుకున్నాం" అని పటీదార్ అన్నాడు. "ఈ సీజన్‌లో మా బౌలర్లు అద్భుతంగా రాణించారు. ఫైనల్‌లోనూ గుజరాత్ టైటాన్స్‌లో టాప్–3 బ్యాటర్లను ఔట్ చేస్తే.. మేం మ్యాచ్‌లో పట్టుసాధించొచ్చని భావించాం. భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్, రసిక్ సలామ్ దార్.. అదే చేసి చూపించారు. ఈ ముగ్గురు ఈ సీజన్‌లో చాలా ప్రభావం చూపించారు. వారే కాదు మా జట్టులోని ప్రతి ఒక్కరు చక్కగా రాణించారు. రెండోసారి టైటిల్ అందుకోవడం బాగుంది. నిజానికి గతేడాది మాపై తీవ్ర ఒత్తిడి ఉండేది. కానీ, ఈసారి అలాంటి పరిస్థితి లేదు. అంచనాలు ఉన్నాయి, కానీ ఒత్తిడి లేకపోవడంతో స్వేచ్ఛగా ఆడాం" అని ఆర్సీబీ కెప్టెన్ వ్యాఖ్యానించాడు. "మేం ఎక్కడికి వెళ్లినా మా అభిమానులు పెద్ద ఎత్తున వచ్చి ప్రోత్సహించారు. వారి కోసం మేం ఏం చేసినా తక్కువే. ఈ సాలా కప్ నమ్‌దు. గతేడాది మాదిరిగానే ఈసారి కప్పును కూడా వారికే అంకితం చేస్తున్నాం" అని రజత్ పటీదార్ చెప్పుకొచ్చాడు. కాగా పటీదార్ ఈ సీజన్‌లో కెప్టెన్‌గానే కాకుండా ఆటగాడిగా కూడా అదరగొట్టాడు. కీలక సమయాల్లో రాణించాడు. 14 ఇన్నింగ్స్‌లలో 501 పరుగులు స్కోరు చేశాడు. ఇందులో ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

# పలువురు సినీ ప్రముఖుల సమక్షంలో ఘనంగా దిగ్గర్శకులు ఎస్వీ కృష్ణారెడ్డి 75వ పుట్టినరోజు వేడుకలు

## 38 చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించిన దర్శకుడిగా ఎస్వీ కృష్ణారెడ్డికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ నుంచి వరల్డ్ రికార్డ్ గుర్తింపు

## ఎస్వీ కృష్ణారెడ్డి దర్శకత్వం వహిస్తున్న 43వ సినిమా "వేదవ్యాస్" మేకింగ్ వీడియో లాంచ్

సకుటుంబ కథా చిత్రాలతో తెలుగు తెరకు మిరుమిట్లు గొలిపే విజయాలు అందించిన దిగ్గర్శకులు ఎస్వీ కృష్ణారెడ్డి ప్రస్తుతం తన 43వ సినిమా "వేదవ్యాస్" రూపొందిస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత కె . అచ్చిరెడ్డి సమర్పణలో నూతన నిర్మాత కొమ్మూరి ప్రతాపరెడ్డి తన సాయి ప్రగతి ఫిలిమ్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో పిడుగు విశ్వనాథ్ హీరోగా అరంగేట్రం చేస్తుండగా...కొరియన్ నటి జూన్ హ్యూంజీ, మంగోలియన్ నటుడు షరన్ బోల్డ్ సెగ్మెంట్ తెలుగు ప్రేక్షకులకు పరిచయమవుతున్నారు. "వేదవ్యాస్" సినిమా ప్రస్తుతం చిత్రీకరణ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది. ఈ రోజు దర్శకులు ఎస్వీ కృష్ణారెడ్డి 75వ జన్మదినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ లో పుట్టినరోజు వేడుకలతో పాటు "వేదవ్యాస్" సినిమా మేకింగ్ వీడియో లాంచ్ చేశారు. 38 చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించిన దర్శకుడిగా ఎస్వీ కృష్ణారెడ్డికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ నుంచి వరల్డ్ రికార్డ్ గుర్తింపు పత్రాన్ని అందజేశారు. పలువురు టాలీవుడ్ సెలబ్రిటీలు ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ నటులు మురళీమోహన్ మాట్లాడుతూ – ఈ రోజు ఈ కార్యక్రమంలో పండుగ వాతావరణం కనిపిస్తోంది. ఎస్వీ కృష్ణారెడ్డి గారు నూరేళ్లు సంతోషంగా ఉండాలి. వంద చిత్రాలకు దర్శకత్వం వహించాలి. అచ్చిరెడ్డి, కృష్ణారెడ్డి స్నేహం ఇలాగే చిరకాలం కొనసాగాలి. మన వేదాలు, సంస్కృతి గొప్పదనం చెబుతూ



కృష్ణారెడ్డి వేదవ్యాస్ సినిమాను రూపొందించడం అభినందనీయం. ఈ సినిమాతో టాలీవుడ్ కు వస్తున్న నిర్మాత కొమ్మూరి ప్రతాపరెడ్డి గారికి స్వాగతం చెబుతున్నాం. కృష్ణారెడ్డి గారు దర్శకుడిగా వంద చిత్రాలు పూర్తి చేయాలి. అన్నారు. దర్శకులు ఎస్వీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ – ఇంతమంది నిర్మాతలు, దర్శకులు, నటీనటులు అతిథులుగా వచ్చారు కాబట్టే ఈరోజు నా పుట్టినరోజు కార్యక్రమం ఇంత ఘనంగా జరుపుకున్నాం. నా పుట్టినరోజున నా మ్యూజిక్ కు ఒక రికార్డ్ దక్కింది. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ వారి నుంచి మెమొంటో అందుకున్నాను. ఇంతకంటే అదృష్టం ఇంకేం కావాలి. మీరంతా ఈ కార్యక్రమాన్ని సక్సెస్ చేశారు. నా రాబోయో వేదవ్యాస్ సినిమాను కూడా సక్సెస్ చేస్తారు. మీ అందరికీ కృతజ్ఞతలు చెబుతున్నా. అన్నారు. నిర్మాత అచ్చిరెడ్డి మాట్లాడుతూ – ఎందరో ఆత్మీయుల మధ్య కృష్ణారెడ్డి గారు పుట్టినరోజు వేడుకలు, వేదవ్యాస్ మేకింగ్ వీడియో లాంచ్, ఎస్వీ గారికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ వరల్డ్ రికార్డ్ ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా జరుపుకున్నాం. మా ఈ 43 చిత్రాల జర్నీలో నటీనటులు, నిర్మాతలు, సాంకేతిక నిపుణులు, ఇతర మిత్రులు సహకరించడం వల్లే మేము ఇక్కడి వరకు రాగలిగాం. ఈ వేడుక ఇంత ఘనంగా జరుపుకోగలిగాం. ఈరోజు కార్యక్రమాన్ని జర్నలిస్ట్ ప్రభు, శివ మల్లాల బాగా డిజైన్ చేశారు. దాదాపు 10 రోజులుగా వారి టీమ్స్ ఈ కార్యక్రమం సక్సెస్ చేసేందుకు శ్రమించారు. అందుకే ఇంత బ్యూటిఫుల్ గా ఈవెంట్ జరుపుకోగలిగాం. మిత్రుడు ఉమాపతి రాజు ఆయన సోదరుడు శ్రీహరిరాజు ఎస్వీని నన్ను ప్రశంసిస్తూ పాటలు రూపొందించారు. వారికి కృతజ్ఞతలు చెబుతున్నాం. మేము ఇంత కాన్ఫిడెంట్ గా జోష్ తో పనిచేయడానికి కారణం, మాకు బ్యాక్ బోన్ లా నిలిచింది ప్రొడ్యూసర్ కొమ్మూరి ప్రతాపరెడ్డి గారు. ప్రతాపరెడ్డి గారు కృష్ణారెడ్డి గారి మీద ఉన్న ప్రేమ, అభిమానం, నమ్మకంతో వేదవ్యాస్ సినిమాను రూపొందించేందుకు సంపూర్ణమైన స్వేచ్ఛ, సహకారం, ప్రోత్సాహం ఇచ్చారు. ఆ సహకారంతోనే ఒక ఛాలెంజ్ గా తీసుకుని ఈ సినిమా చేస్తున్నాం. వేదవ్యాస్ సినిమా మా అందరికీ కమ్ బ్యాక్ మూవీ అవుతుంది. కృష్ణారెడ్డి గారి పవర్, ఆయన ఆలోచనా ధోరణి ఏంటి అనేది ప్రేక్షకులు తెలియజేయాలి అనే తపనతో గత నాలుగైదు ఏళ్లుగా ఈ స్క్రిప్ట్ మీద వర్క్ చేస్తూ వచ్చాం. వేదవ్యాస్ స్క్రిప్ట్ విషయంలో పరుచూరి గోపాలకృష్ణగారు, సత్యానంద్ గారు, మరెంతోమంది తమ సహకారం, ప్రోత్సాహం అందించారు. ఇలాంటి స్క్రిప్ట్ ను ఒక దృశ్యకావ్యంగా ప్రేక్షకులకు అందించాలంటే సమర్ధవంతమైన, నమ్మకమైన, శక్తిమంతమైన ప్రొడ్యూసర్ కావాలి. ఆ నిర్మాత భగవంతుడు పంపినట్లు మా కొమ్మూరి ప్రతాపరెడ్డి గారి రూపంలో వచ్చారు. ఈ రోజు మూవీ షూటింగ్ కంప్లీట్ అయ్యింది కాబట్టి నమ్మకంగా చెబుతున్నాం. కృష్ణారెడ్డి గారు తన మనసులో అనుకున్న విజన్ ను ఈ రోజు సినిమాలో మేము చూడగలిగాం. గ్రాఫిక్స్ చాలా పనిచెప్పే కంటెంట్ మా మూవీలో ఉంది. ఫాంటమ్ కంపెనీ నుంచి మంచి సీజీ టీమ్ మా మూవీ కోసం వర్క్ చేస్తున్నారు. మా డీవోపీ శరత్, ఆర్ట్ డైరెక్టర్ బ్రహ్మకడలి, ఎడిటర్ ఛోటా కె ప్రసాద్, నృత్య దర్శకురాలు సుచిత్ర, ఫైట్ మాస్టర్ పృథ్వీ, అంజి మాస్టర్ అద్భుతంగా వర్క్ చేశారు. ఎంతోమంది సాంకేతిక నిపుణులు తమ సహకారం అందించారు. వీళ్లందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నా. ఈ రోజు మా ఈవెంట్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. మీరంతా రావడం వల్లే ఒక ఫ్యామిలీ వాతావరణం ఈ కార్యక్రమంలో ఏర్పడింది. అన్నారు.

## నిఖిల్ పుట్టినరోజు సందర్భంగా 'స్వయంభూ' నుంచి నిఖిల్ అద్భుతమైన ట్రాన్స్‌ఫర్మేషన్, ఇంటెన్స్ ప్రిపరేషన్ స్పెషల్ వీడియో రిలీజ్

నిఖిల్ సిద్ధార్థ తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'స్వయంభూ'తో రాబోతున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో, పిక్సెల్ స్టూడియోస్ భువన్, శ్రీకర్‌ల నిర్మాణంలో, టాగోర్ మధు సమర్పణలో భారీ పీరియడ్ యాక్షన్ చిత్రంగా రూపొందుతోంది. 'స్వయంభూ' భారతీయ సినిమా రంగంలోనే బిగ్గెస్ట్ ప్రాజెక్టులలో ఒకటిగా రూపుదిద్దుకుంటోంది. నిఖిల్ సిద్ధార్థ్ పుట్టినరోజు సందర్భంగా 'స్వయంభూ' మేకర్స్ విడుదల చేసిన ప్రత్యేక మేకింగ్ వీడియో సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఈ వీడియోలో ఈ ప్రతిష్టాత్మక పీరియడ్ యాక్షన్ డ్రామా కోసం నిఖిల్ చేసిన కఠోర శ్రమను చూపించారు. వీడియో వియత్నాంలో ప్రారంభమవుతుంది. అక్కడ నిఖిల్ ప్రొఫెషనల్ ట్రైనర్ల పర్యవేక్షణలో కత్తియుద్ధం, స్టాఫ్ కాంబాట్, మార్షల్ ఆర్ట్స్ వంటి యుద్ధ విద్యల్లో కఠినమైన శిక్షణ పొందారు. ఈ క్రమంలో హ్యామ్‌స్ట్రింగ్ గాయం అయినప్పటికీ, ఆయన వెనక్కి తగ్గకుండా తన ప్రిపరేషన్‌ను కొనసాగించడం విశేషం. వైర్ యాక్షన్ సీక్వెన్స్‌లు, గాల్లో చేసే విన్యాసాలు, ఫ్లిప్స్, క్లిష్టమైన ఫైట్ మూమెంట్స్‌ను నిఖిల్ సాధన చేస్తున్న దృశ్యాలు వీడియోలో కట్టిపడేశాయి. నెలల తరబడి చేసిన కఠోర సాధన ఫలితంగా సెట్స్‌పై ఆయన అనేక యాక్షన్ సన్నివేశాలను ఎంతో ఆత్మవిశ్వాసంతో పూర్తి చేశారు. వీడియో చివరి భాగంలో సినిమా నుంచి కొన్ని అద్భుతమైన విజువల్స్‌ను చూపించారు. యుద్ధ కవచం ధరించిన నిఖిల్ శత్రువులపై విరుచుకుపడటం, అగ్నిజ్వాలల మధ్య పోరాడటం, గ్రాండ్ ల్యాండ్‌స్కేప్‌లలో యాక్షన్ సన్నివేశాల్లో పాల్గొనడం సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ మేకింగ్ వీడియో ద్వారా పాత్ర కోసం నిఖిల్ చూపించిన అంకితభావం, క్రమశిక్షణ, పట్టుదల స్పష్టంగా కనిపిస్తాయి. ఈ ఎపిక్ యాక్షన్ డ్రామాను అత్యంత సహజత్వంతో, భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలన్న మేకర్స్ విజన్‌ను కూడా ప్రజెంట్ చేస్తోంది. ఈ చిత్రంలో నిఖిల్ సరసన సంయుక్త, నభా నటేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు అద్భుతమైన స్పందన రాగా, ఇటీవల విడుదలైన 'రా రా ధీవరా' పాట సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఈ చిత్రానికి ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కే.కే. సెంథిల్ కుమార్ అద్భుతమైన విజువల్స్ అందిస్తుండగా, రవి బస్రూర్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు. ఎం. ప్రభాహరన్, రవీంద్ర ప్రొడక్షన్ డిజైన్‌తో చిత్ర ప్రపంచాన్ని మరింత గ్రాండ్ గా తీర్చిదిద్దుతున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్న 'స్వయంభూ' త్వరలోనే భారీ పాన్-ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రానుంది.



# 'సింగ్ గీతం'లో స్ట్రాంగ్ విలన్ క్యారెక్టర్ చేశాను

## ఇలాంటి జానర్‌లో ఇప్పటివరకు సినిమా రాలేదు

## ఖచ్చితంగా ఆడియన్స్ చాలా కొత్తగా ఎంటర్‌టైన్ అవుతారు: హీరోయిన్ శాలిని కొండెపుడి

లెజెండరీ డైరెక్టర్ సింగీతం శ్రీనివాసరావు తన అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ 'సింగ్ గీతం' తో ముందుకు వస్తున్నారు. ప్రతిష్టాత్మక బ్యానర్లు వైజయంతి మూవీస్, స్వప్న సినిమా పై నాగ్ అశ్విన్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఆయాన్, అహల్యా బమ్రూ, శాలిని కొండెపుడి ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషించారు. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందించారు. ఇప్పటికే విడుదలైన 'సింగ్ గీతం' టీజర్, పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. 'సింగ్ గీతం' జూన్ 11న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.ఈ సందర్భంగా హీరోయిన్ శాలిని కొండెపుడి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**సింగ్ గీతం జర్నీ ఎలా మొదలైయింది?**

–ఇంతకుముందు నేను జయమ్మ పంచాయితీ, శుభం, మై డియర్ దొంగ చిత్రాలు చేశాను. తెలిసిన వారి ద్వారా ఈ సినిమాలో ఒక నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్ర ఉందని తెలిసింది. సింగీతం గారి సినిమా అంటే ఎలాంటి పాత్ర అయినా చేయాలని నిర్ణయించుకున్నాను. ఆడిషన్‌కి వెళ్లాను. ఆడిషన్ ఇచ్చిన నెల రోజుల తర్వాత ఓకే అయ్యింది.

–ఇలాంటి జానర్‌లో ఇప్పటివరకు సినిమా రాలేదు. ఈ సినిమాలో ప్రతిది మ్యూజికల్ గా వుంటుంది. ప్రతి ఆర్టిస్ట్‌కి కొంచెం శృతిలో పాడటం రావాలి. ఇందుకోసం చాలా వర్క్‌షాప్స్ చేశాం.

**ఈ కథ ఎలా ఉండబోతుంది? సంగీతం గారి దర్శకత్వంలో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

–ఈ కథ ఆలోచన సింగీతం గారికి చాలా ఏళ్ల క్రితమే వచ్చింది. అయితే ఈ రోజుకీ ఎంతో రిలెవెంట్‌గా అనిపించే కథ ఇది. ఇందులో ప్రతి మాట మ్యూజికల్‌గా ఉంటుంది. సంభాషణలు కూడా పాటల్లా సాగుతాయి.

–ఇటీవల విడుదలైన పాట ద్వారా ప్రేక్షకులకు సినిమా టోన్‌పై కొంత క్లారిటీ వచ్చి ఉంటుంది. అయితే అందరూ మాటలను పాటల్లా ఎందుకు పాడుతున్నారు? దాని వెనుక కారణం ఏమిటి? అనేది సినిమా చూసినప్పుడు తెలుస్తుంది. సింగీతం గారు ప్రతి అంశాన్ని స్వయంగా పర్యవేక్షించారు. ఆయన విజన్ ప్రకారమే సినిమా రూపొందింది. ఆయన దర్శకత్వంలో పని చేయడం అదృష్టంగా భావిస్తున్నాను.

**ఇది ఫిక్షనల్ కథనా?**

–ఈ కథ 'కుబేరపురం' అనే ఒక ఫిక్షనల్ గ్రామంలో జరుగుతుంది. ఆ ఊరిలో ఏమి జరుగుతుంది? ఎందుకు అందరూ పాటల రూపంలో మాట్లాడతారు? అనేది థియేటర్‌లో చూసి ఆస్వాదించాల్సిందే.

–ఇది పూర్తిగా ఒరిజినల్ కాన్సెప్ట్. దీనికి ఎలాంటి సినిమా రిఫరెన్స్ లేదు. మాకు ఉన్న ఏకైక రిఫరెన్స్



సింగీతం గారు , నాగ్ అశ్విన్ గారి విజనే. నాగ్ అశ్విన్ గారి విజన్, సెన్సిబిలిటీ కూడా సినిమాలో కనిపిస్తుంది.

–ఇది భారతీయ సినీ చరిత్రలోనే తొలి మ్యూజికల్ కామెడీ ఫిల్మ్. సింగీతం గారి గత చిత్రాల తరహాలోనే వినూత్నమైన అనుభూతిని ఇస్తుంది.

**మీ పాత్ర గురించి చెప్పండి?**

–సింగీతం గారి సినిమాలో ప్రతి పాత్రకీ కథలో ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది. నేను చేసిన విలన్ పాత్ర కూడా అంతే బలంగా ఉంటుంది. తాను అనుకున్నది సాధించాలనుకునే మనస్తత్వం ఉన్న మనిషి. తాను నమ్మిందే నిజమని భావించే పాత్ర.

–ఈ పాత్రలో చాలా షేడ్స్ ఉన్నాయి. ఎంటర్‌టైన్‌మెంట్ కూడా ఉంటుంది. కథలో చాలా కీలకమైన పాత్ర ఇది. హీరో, హీరోయిన్ పాత్రలతో పాటు నా పాత్ర కూడా చాలా ఎంటర్టైనింగ్ గా వుంటుంది. ఇలాంటి పాత్రలు తరచూ రావు.

–ఇలాంటి కథలో నటించే అవకాశం అందరికీ రాదు. ఈ సినిమా ద్వారా మాకు అలాంటి అరుదైన అదృష్టం దక్కింది.

**ఇందులో ఛాలెంజ్ గా అనిపించిన అంశం ఏమిటి ?**

–పాటలు పాడే నటులు చాలామంది ఉంటారు. కానీ ఇందులో మాటలనే పాటలాగా పాడాలి. అదే అసలు ఛాలెంజ్. సాధారణంగా గాయకులు పాట పాడేటప్పుడు ఒక విధంగా వాయిస్ , మాట్లాడేటప్పుడు మరో విధంగా వుంటుంది. కానీ ఇందులో మాట్లాడటమే పాటగా మారిపోతుంది. అది చాలా కష్టమైన ప్రక్రియ.

–దేవిశ్రీ ప్రసాద్ గారు అద్భుతమైన సంగీతాన్ని అందించారు. మాటలను పాటలుగా అద్భుతంగా మార్చారు. ఆయన సంగీతం గొప్ప బలాన్ని ఇచ్చింది.

–ఈ సినిమా ద్వారా నేను కూడా చాలా విషయాలు నేర్చుకున్నాను. ఇది పూర్తిగా సింగీతం గారి స్టైల్‌లో రూపొందిన చిత్రం. ఒక ప్రేక్షకురాలిగా చాలా ఎంజాయ్ చేశాను.

**నిర్మాతల గురించి?**

–వైజయంతి మూవీస్, స్వప్న సినిమా చాలా పాషన్ వున్న ప్రొడ్యూసర్స్. చాలా ఫ్రెండ్లీగా ఉంటారు. సినిమా అంటే ఇష్టం వుంటే తప్పా ఇలాంటి కొత్త తరహా చిత్రాలు చేయలేం. ఎంతో నిజాయితీతో ఈ సినిమాను నిర్మించారు. ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను. ఇలాంటి కొత్త తరహా సినిమాలు విజయవంతమైతే మరెందరో కొత్త ఆలోచనలతో ముందుకు వస్తారు.

**మీరు చాలా సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తుంటారు కదా?**


–మంచి కథలు, మంచి పాత్రల కోసం చూస్తుంటాను. అలాంటి పాత్రలు వస్తే ప్రతి నెలా ఒక సినిమా చేయాలని ఉంటుంది (నవ్వుతూ).

**మీ నెక్స్ట్ మూవీస్ ?**

–ఇంతముందుకు మై డియర్ దొంగ సినిమా నేనే రాశాను. నా నెక్స్ట్ సినిమా నా దర్శకత్వంలో ఉంటుంది. కథ కూడా నేనే రాస్తున్నాను. అందుకే నేనే డైరెక్ట్ చేస్తే బాగుంటుందని అనిపించింది. కామెడీ జానర్‌లో రూపొందుతోంది. ప్రేక్షకులను నవ్వించే సినిమాలు చేయడం నాకు ఇష్టం.

## జూన్ 12న ప్రేక్షకుల ముందుకు 'కొత్త మలుపు'

హైదరాబాద్: ప్రముఖ గాయని సునీత తనయుడు ఆకాష్ హీరోగా నటించిన తాజా చిత్రం 'కొత్త మలుపు' జూన్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. భైరవి ఆర్థ్యా కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి శివ వరప్రసాద్ కేశనకుర్తి దర్శకత్వం వహించగా, తాటి బాలకృష్ణ నిర్మిస్తున్నారు. తథాస్తు క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మించిన ఈ మూవీని మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల చేయనుంది. హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో చిత్ర ట్రైలర్ లాంచ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ నటుడు భానుచందర్, ప్రముఖ గాయని సునీత, నిర్మాత సీ కళ్యాణ్, నటుడు రఘుబాబు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామీణ నేపథ్యంలోని రొమాంటిక్ ప్రేమకథగా తెరకెక్కిన ఈ చిత్రంలో ప్రేమ, సస్పెన్స్, వినోదం సమపాళ్లలో ఉంటాయని చిత్ర యూనిట్ తెలిపింది. ఆకాష్, భైరవి బావ–మరదళ్ల పాత్రల్లో కనిపించనున్నారు. రఘుబాబు, పృథ్వీ, ప్రభావతి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. యశ్వంత్ సంగీతం అందించారు.



దర్శకుడు శివ వరప్రసాద్ కేశనకుర్తి మాట్లాడుతూ, "రొమాంటిక్ లవ్ సస్పెన్స్ జానర్‌లో ఈ సినిమాను రూపొందించాం. ఆకాష్–భైరవి జోడీ చాలా బాగా కుదిరింది. కోనసీమ అందాలను తెరపై ఆవిష్కరిస్తూ, మంచి కామెడీతో కూడిన కథను ప్రేక్షకులకు అందిస్తున్నాం. జూన్ 12న సినిమా విడుదల కానుంది" అన్నారు. గాయని సునీత మాట్లాడుతూ, "ఆకాష్ ఎంతో కష్టపడే వ్యక్తి. మంచి స్థాయికి చేరుకోవాలని కోరుకుంటున్నాను. ఇది అతనికి రెండో సినిమా. దర్శకుడు శివ ప్రేక్షకులకు వినోదాన్ని పంచే కథను తీసుకొచ్చారు. మైత్రి సంస్థ ఈ చిత్రానికి అండగా నిలవడం గర్వకారణం" అన్నారు. సీనియర్ నటుడు భానుచందర్ మాట్లాడుతూ, "ట్రైలర్ చాలా బాగుంది. హీరో, హీరోయిన్ ఇద్దరూ ఆకట్టుకున్నారు. ఈ చిన్న సినిమాను ప్రేక్షకులు పెద్ద విజయంగా నిలబెట్టాలి" అన్నారు.

## జూన్ 19, 2026 నుండి ఓటీటీలోకి వస్తున్న "ఎం4ఎం (మోటివ్ ఫర్ మర్డర్)"

దర్శకుడు, నిర్మాత మోహన్ వడ్లపట్ల తెరకెక్కించిన, అమెరికన్ నటి Jo Sharma హీరోయిన్ గా నటించిన సస్పెన్స్ థ్రిల్లర్ "ఎం4ఎం (మోటివ్ ఫర్ మర్డర్)" మే 8న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలై ప్రేక్షకులు, మీడియా ప్రతినిధులు మరియు సినీ విమర్శకుల నుంచి విశేష ఆదరణను పొందింది. Jo Sharma, సమ్బిత్ ఆచార్య ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం ఐఎండీబీలో 9.1/10, బుక్ మై షోలో 9.6/10 వంటి అద్భుతమైన రేటింగ్స్‌ను సాధించింది. అలాగే పలు ప్రముఖ దినపత్రికలు, టెలివిజన్ ఛానెల్లు మరియు వినోద వెబ్‌సైట్లు ఈ చిత్రానికి 5లో 3.5 వరకు రేటింగ్స్ ఇస్తూ ప్రశంసించాయి. భారత్‌తో పాటు అమెరి



కాలోని ప్రేక్షకులు కూడా ఈ చిత్ర విజయాన్ని ఘనంగా జరుపుకుంటూ, ఇటీవలి కాలంలో వచ్చిన అత్యుత్తమ సస్పెన్స్ థ్రిల్లర్లలో ఒకటిగా అభివర్ణించారు. థియేటర్లలో విజయవంతమైన ప్రదర్శన అనంతరం ఇప్పుడు "ఎం4ఎం (మోటివ్ ఫర్ మర్డర్)" డిజిటల్ ప్రీమియర్‌కు సిద్ధమవుతోంది. ఈ చిత్రం జూన్ 19 నుంచి లయన్స్‌గేట్ ప్లే, అమెజాన్ ప్రైమ్ వీడియో, ఎయిర్‌టెల్ ఎక్స్‌స్ట్రీమ్, జియోటీవీ, టాటా ప్లే బింజ్ తదితర ఓటీటీ వేదికల్లో స్ట్రీమింగ్ కానుంది. మోహన్ వడ్లపట్ల రూపొందించిన ఈ చిత్రం సస్పెన్స్, మిస్టరీ, డ్రామా మరియు వినోదాన్ని సమర్థవంతంగా మిళితం చేస్తూ ఆద్యంతం ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేసే అనుభూతిని అందిస్తుంది. ముఖ్యంగా ఓటీటీ ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా రూపొందిన ఈ చిత్రం, తెలివైన థ్రిల్లర్లు మరియు మర్డర్ మిస్టరీలను ఇష్టపడే ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుందని చిత్రబృందం భావిస్తోంది. ఈ చిత్రాన్ని రూపొందించడంలో దర్శకుడు మోహన్ వడ్లపట్ల అసాధారణ ప్రతిభను కనబరిచారు. అనూహ్యమైన మలుపులు, ఉత్కంఠభరితమైన కథనం, బలమైన స్క్రీన్‌ప్లేతో చివరి క్షణం వరకు అసలు హంతకుడు ఎవరో ప్రేక్షకులను ఊహాగానాల్లో ముంచెత్తారు. ఆసక్తికరమైన కథనం, ఉత్కంఠభరితమైన సన్నివేశాలు మరియు షాకింగ్ క్లైమాక్స్ ఈ చిత్రాన్ని మిస్టరీ, థ్రిల్లర్ అభిమానులు తప్పక చూడాల్సిన చిత్రంగా నిలబెట్టాయి. ఈ చిత్రంలోని ప్రధాన ఆకర్షణల్లో ఒకటి హీరోయిన్ Jo Sharma నటన. దర్యాప్తు జర్నలిస్ట్ రాధ పాత్రలో ఆమె అద్భుతమైన అభినయాన్ని ప్రదర్శించారు. సహజమైన నటనతో పాత్రకు లోతు, ఆత్మవిశ్వాసం మరియు వాస్తవికతను జోడించారు. ఆమె స్క్రీన్ ప్రెజెన్స్, హావభావాలు మరియు శక్తివంతమైన నటన ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలను అందుకొని చిత్రంలోని అత్యంత బలమైన అంశాల్లో ఒకటిగా నిలిచాయి. కాబట్టి సినీ ప్రేక్షకులు జూన్ 19 నుంచి తమ ఇళ్లలోనే కూర్చొని "ఎం4ఎం (మోటివ్ ఫర్ మర్డర్)" అందించే మిస్టరీ, సస్పెన్స్ మరియు ఉత్కంఠభరితమైన అనుభూతిని ఆస్వాదించవచ్చు. ఈ వెర్షన్ మీడియా విడుదల, పత్రికలు మరియు టీవీ ఛానెల్లలో ప్రచురణకు అనువైన ప్రామాణిక తెలుగు శైలిలో రూపొందించబడింది.

Published ,printed and owend by Sudheer Kumar Katepally printed at Sree sesha Sai enterprises , plot no .98/part 1,co-operative industrial estate phase-II, Gandhi nagar Hyderabad,Medchal Malkajgiri , Telangana-500037. Published at 6-3-553,Flat no .G2, CLassic Court Ane A, opp:NKM Grand hotel, Erramanzil Colony, Somajiguda, Hyderabad, Telangana-500082.Editor : Sudheer kumar katepally ph: 9000657700 PRGI NO: TGTEL/26/A2380